విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు, పల్నాడు

శుక్రవారం 28 నవంబరు 2025 8 పేజీలు

ప్రభుత్వ ఆసుపత్రిలో అధునాతన క్యాన్సర్ చికిత్స

రూ. 20 కోట్లతో లీనాక్ పరికరం ఏర్పాటు : మంత్రి సత్యకుమార్ యాదవ్

విశాలాంధ్ర -విజయవాడ: సర్వజన ప్రభుత్వ ఆసుపత్రిలో క్యాన్సర్ ఆధునిక వైద్య సేవలను మరింతగా అందించేందుకు లీనాక్ (లీనియర్ యాక్సిలరేటర్) పరికరాన్ని అందుబాటులోనికి తెచ్చేందుకు అవసరమైన ప్రతిపాదనలు తయారుచేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఉన్నతాధికారులను ఆదేశించారు. కుమార్ యాదవ్ విజయవాడలోని ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేటు కార్యాలయంలో ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యేలు బొండా ఉమామహేశ్వరరావు, గద్దె రామ్మోహనరావు తో గురువారం మంత్రి సమావేశమై విజయవాడలోని సర్వజన అసుపత్రి అభివృద్ధి గురించి చర్చించారు. క్యాన్సర్ వెద్య సేవల్లో ముఖ్యమైన లినాక్ పరికరాన్ని విజయవాడ జీజీహెచ్ లో అందుబాటులోనికి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యేలు విజ్ఞప్తి చేశారు. దీనిపై మంత్రి స్పందిస్తూ విజయవాడ జీజీహెచ్ లో 'లినాక్ ఏర్పాటుకు అవసరమైన స్థలం గుర్తింపు, ప్రభుత్వ రంగ సంస్థల నుంచి ఆర్థిక సహకారం మార్గాలను పరిశీలించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని చర్చల్లో పాల్గొన్న డైరెక్టరేటు అఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అధికారులను ఆదేశించారు. క్యాన్సర్ కణాలను నాశనం చేసేందుకు ఉపయోగించే ఈ పరికరం ఏర్పాటుకు ప్రత్యేకంగా బంకరు ఆసుపత్రిలో ఏర్పాటుచేయాల్సి ఉందని అధికారులు చెప్పగా నిపుణులు రప్పించి, ఆ ప్రక్రియను పూర్తి చేయాలని మంత్రి స్పష్టంచేశారు ఈ పరికరం సమకూర్చేందుకు సుమారు రూ.20 కోట్ల వరకు ఖర్చు అవుతుందన్నారు. జిల్లా కలెక్టర్ లక్ష్మీశ విజ్ఞప్తిపై మంత్రి స్పందిస్తూ ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థినులు హాస్టల్ విషయంలో ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ఔషధ నియంత్రణ శాఖ మిగతా 2 లో ...

రేపటి నుండి సీపీఐ ఎన్టీఆర్ జిల్లా స్థాయి వర్క్‌షాపు

దోనేపూడి శంకర్

విశాలాంధ్ర-విజయవాడ: భారత కమ్యూనిస్టు పార్టీ శత వసం తాల ముగింపు ఉత్సవాలు సంద ర్భంగా ఈ నెల 29, 30 తేదీల్లో జిల్లా స్థాయి వర్క్‌షాపు విజయవాడ లోని దాసరిభవన్‌లో ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతోందని సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ గురువారం తెలిపారు. ఈ వర్కషా పును పార్టీ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య ప్రారం భించి ప్రసంగిస్తారని తెలిపారు. వక్తలుగా విశాలాంధ్ర పూర్వ సంపాదకులు ఈడ్పుగంటి నాగేశ్వరరావు శత వసంతాల కమ్యూనిస్టు ఉద్యమ ప్రస్థానం, కమ్యూనిజం మాసపత్రిక సంపాదకులు చలసాని వెంకటరామారావు పార్టీ, ప్రజా సంఘాల నిర్మాణంపై , సీపీఐ జాతీయ కార్యదర్శి కే రామకృష్ణ జనగణన, కులగణన, రిజర్వే షన్లు, సామాజిక అంశంపై, సాగునీటి ప్రాజెక్టుల విశ్లేష కులు టి లక్ష్మీనారాయణ జలవనరులు, అభివృద్ధిపై, దోనేపూడి శంకర్ స్థానిక సంస్థల ఎన్నికలు, సీపీఐ పాత్రపై మాట్లాడనున్నారు. అనంతరం పార్టీ భవిష్యత్తు కార్యాచరణపై జిల్లా సమితి సమావేశం జరుగుతోందని అన్నారు. పార్టీ నాయకులు, ప్రజా సంఘాల బాధ్యులు, జిల్లా కౌన్సిల్ సభ్యులు పాల్గొని జిల్లా స్థాయి ఈ వర్కషాపును జయప్రదం చేయాలని కోరారు.

సీఎం బందోబస్తు ఏర్పాట్లు పరిశీలించిన ఎస్పీ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : తుళ్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంకటపాలెం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో రెండవ ప్రాకార నిర్మాణానికి సంబంధించిన భూమి పూజ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరైన నేపథ్యంలో భద్రతా, బందోబస్తు ఏర్పాట్లను ఎస్పీ వకుల్ జిందల్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ ఆలయ ప్రాంగణంలో మిగతా 2 లో ...

రైతులను ఇబ్బంది పెట్టొద్దు : జేసీ నవీన్



3

6 నెలల్లో అందుబాటులోకి ఫ్లైఓవర్

ఎంపీ బాలశౌరి

విశాలాంధ్ర-గుడివాడ : గుడివాడ ప్రజల చిరకాల కోరిక అయిన ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు చివరి దశకు చేరుకున్నాయని, 6నెలల్లో ప్రజలకు అందుబాటులో ఉంటుందని మచిలీపట్నం పార్లమెంట్ సభ్యుడు వల్లభనేని బాలసౌరి అన్నారు. గురువారం స్థానిక పెదకాలువ సెంటర్‌లోని ఫ్లైఓవర్ బిడ్జి పనులను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, ఎమ్మెల్యే వెనిగండ్ల రాముతో కలసి ఎంపి వల్లభనేని బాలశౌరి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్‌హెచ్ అధికారులు ఫ్లే ఓవర్ నిర్మాణ పనుల పురోగతిని వివరించారు. అనంతరం పలు అంశాలపై అధికారులతో మాట్లాడారు. అనతరం అయన విలేకర్లుతో మాట్లాడుతూ గుడివాడ ప్రజల చిరకాల కోరిక మిగతా 2 లో ...

మంగళగిరిలో మంత్రి లోకేష్ పర్యటన

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరిలో విద్య-ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ గురువారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా పలు ప్రారంభోత్సవాలు చేశారు. మంగళగిరి పట్టణంలోని రాజీవ్ సెంటర్‌లో నూతనంగా స్థాపించిన సత్యభామ సిల్క్స్ అండ్ హ్యాండ్‌లూమ్స్ షోరూమ్‌ను మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి, దీపప్రజ్వలన చేసి షోరూమ్‌ను లాంఛనంగా ఆరంభించిన మంత్రి చేనేత చీరలను కొనుగోలు చేశారు. మంగళగిరి రూరల్ ఆత్మకూరులోని శ్రీ గంగానమ్మ తల్లి దేవాలయాన్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా మంగళగిరి ఆటోనగర్‌లో మహమ్మద్ అలీ గౌస్, సయ్యద్ హుస్సేన్ ఆధ్వర్యంలో కొత్తగా ఏర్పాటుచేసిన బిస్మిల్లా మటన్ హౌస్‌ను మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ఆర్టీసీ డిపో పావురాల కాలనీలో మిగతా 2 లో ...

11 నుంచి భవానీ దీక్షల విరమణ

- అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు
- 3 వేల మందితో బందోబస్తు ఏర్పాట్లు
- కలెక్టర్ జి. లక్ష్మీశ, సీపీ ఎసివీ రాజశేఖరబాబు

విశాలాంధ్ర-విజయవాడ భవానీ దీక్షల విరమణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అవసరమైన ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చయాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు అధికారులకు సూచించారు. డిసెంబర్ 11 నుండి 15వ తేదీ వరకు నిర్వహించనున్న భవానీ దీక్షల విరమణ కార్యక్రమం సందర్భంగా చేపట్టిన ఏర్పాట్లను గురువారం జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్, మున్సిపల్ కమిషనర్ హెచ్ ఎం ధ్యానచంద్ర, ఆలయ ఈవో వి.కె. శ్రీనానాయక్లు సమన్వయ శాఖల అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ దసరా ఉత్సవాలు స్ఫూర్తితో టీమ్ ఎన్టీఆర్ జిల్లా భవానీ దీక్షల విరమణను విజయవంతం చేయడంపై అధికాంయంత్రాంగం ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. దర్శనాకి తరలివచ్చే భక్తుల ఎటువంటి అసౌకర్యం జరగకుండా 36 సెక్టార్లను ఏర్పాటు చేసి ఒక్కో సెక్టార్కు ప్రత్యేక అధికారిని నియమించి పర్యవేక్షణ భాధ్యతను అప్పగించడం జరిగిందన్నారు. పర్యవేక్షణ అధికారులు వారికి కేటాయించిన సెక్టార్ లో భక్తులకు అవసరమైన సౌకర్యాల కల్పన పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ ఏడాది 10 వేల నుండికి పైగా భక్తులు కలశ జ్యోతులను సమర్పిస్తారని ఇందుకు అవసరమైన ఏర్పాటు చేయాలన్నారు. భవానీ భక్తుల దీక్షా వస్త్రాలను మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వ ఆసుపత్రిలో అధునాతన క్యాన్సర్ చికిత్స

భవనాన్ని తాత్కాలికంగా ఉపయోగించుకునేలా ఉన్నతాధికారులతో మాట్లాడతానని చెప్పారు. పాత ప్రభుత్వాసుపత్రిలో మాతా, శిశువైద్య సేవల విస్తరణలో భాగంగా నిర్మాణాలు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. విజయవాడ జీజీహెచ్లో సేవలు పొందే వారి సంఖ్య భారీగా పెరిగిందని ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. వీరి అవసరాలకు తగ్గట్లు కొత్త, పాతాసుపత్రిలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు సుమారు రూ. 80కోట్ల వరకు అవసరం ఉందని ప్రజాప్రతినిధులు మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. పీజీ వైద్య సీట్ల పెంపునకు తగ్గట్లు కేంద్రం నుంచి వచ్చిన నిధుల వినియోగం, విజయవాడ జీజీహెచ్ చేపట్టిన పనులు వివరాలు నివేదించాలని డీఎంఈను ఆదేశించారు. ఈ సమావేశంలో డీఎంఈ డాక్టర్ రఘునందన్, అదనపు డీఎంఈ డాక్టర్ వెంకటేశ్, విజయవాడ జీజీహెచ్ ఇంచార్జి సూపరిండెంటు డాక్టర్ శ్యాం, ఆంకాలజిస్ట్ విభాగ అధిపతి డాక్టర్ నెహూ, రాష్ట్ర వైద్య మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ ఇంజినీర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సీఎం బందోబస్తు ఏర్పాట్లు పరిశీలించిన ఎస్పీ

పర్యటించి, ప్రవేశ, నిష్క్రమణ మార్గాలను, భూమి పూజ నిర్వహించే ప్రదేశాన్ని, సభా వేదికను, వీవీఐపీలు, వీఐపీలు, భక్తుల కోసం చేసిన ఏర్పాట్లు, వారి రాకపోకలు, వాహనాల పార్కింగ్ ప్రదేశాలు, స్వామి వారి దర్శన ఏర్పాట్లను జిల్లా అదనపు ఎస్పీలు జీవీ రమణమూర్తి(అడ్మిన్), ఏటీవీ రవికుమార్(ఎల్అండ్ఓ), ఎ.హనుమంతులతో కలసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్బీ డీఎస్పీ జి.శ్రీనివాసులు, తుళ్లూరు డీఎస్పీ మురళీ కృష్ణ, ఎస్బీ సీఐలు అలహరి శ్రీనివాస్, శ్రీహరి, తుళ్లూరు సీఐ కొంకా శ్రీనివాస్, తుళ్లూరు ట్రాఫిక్ సీఐ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

6 నెలల్లో అందుబాటులోకి ఫ్లైఓవర్

అయిన ఫ్లైఓవర్ నిర్మాణ పనులు 70శాతం పూర్తయినట్లు చెప్పారు. ఎప్పటికప్పుడు నిర్మాణ పనులను ఎమ్మెల్యే రాము పరిశీలిస్తున్నారన్నారు. అధికారులు తెలిపిన చిన్న పాటి సాంకేతిక సమస్యలు 15 రోజుల్లో పరిష్కారం అయ్యేలా కృషి చేస్తామన్నారు. పార్లమెంట్ సభ్యుడిగా గుడివాడ అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా పనిచేస్తున్నానన్నారు. గుడివాడ పట్టణంలోని మెయిన్ రోడ్డు నిర్మాణానికి 20 కోట్లతో ప్రతిపాదనలు పంపామని అవి త్వరలో ఆమోదం పొందనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, పట్టణ మజ్జి శ్రీనివాస్, టిడిపి నాయకులు చేకూరు జగన్ మోహన్‌రావు, నిమ్మగడ్డ సత్యసాయి, యార్లగడ్డ సుధారాణి, ఎన్ హెచ్ డి. అధికారలు ఈ సత్యనారాయణ, శరత్‌చంద్ర, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

మంగళగిరిలో మంత్రి లోకేష్ పర్యటన

నూతనంగా నిర్మించిన నూర్ మస్జీద్‌ను మంత్రి లోకేష్ ప్రారంభించారు. మతం ఏదైనా మానవత్వం మర్చిపోకూడదు, భవిష్యత్ అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలి, సమాజంలో నైతిక విలువలు పెంపొందించాలి, పేదరికంలో ఉన్నవారికి చేయూత అందించాలని మంత్రి సూచించారు. మంగళగిరి ఆత్మకూరు సెంటర్‌లో స్వర్గీయ ఎన్టీఆర్, మాజీ మంత్రి ఎంఎస్ఎస్ కోటేశ్వరరావు విగ్రహాలను విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ ఆవిష్కరించారు. స్థానిక టీడీపీ నేతలు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమానికి పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, గుంటూరు పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, ఏపిఐఐసీ డైరెక్టర్ కనికళ్ల చిరంజీవి, గ్రామ అధ్యక్షులు, మండల టీడీపీ నాయకులు తదితరులు హాజరయ్యారు.

11 నుంచి భవానీ దీక్షల విరమణ

స్నాన ఘట్టాల వద్ద వదిలివేస్తారని ఆయా ప్రాంతాలలో ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు వస్త్రాలను స్వీకరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ భవానీ దీక్షల విరమణ కార్యక్రమానికి మూడు వేల మంది పోలీసులకు విధులు కేటాయించి పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు చేసిన్నట్లు తెలిపారు. నగరంలో 300లకు పైగా సీసీటీవీలను ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యమైన ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాలను ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షిస్తూ ఎక్కడ సమస్య ఎదురైనా తక్షణమే పరిష్కరించేలా చర్యలు

తీసుకుంటామన్నారు. ఆలయ ఈవో వి.కె. శీనా నాయక్ మాట్లాడుతూ భవానీ భక్తులు ఇరుముడులు సమర్పించేందుకు మూడు ప్రదేశాలలో హెూమ గుండాల ఏర్పాటు చేస్తున్నామని కలశ జ్యోతులను సమర్పించే భక్తులు, భవానీ భక్తులకు చిన్న లడ్డు, పులిహెూర ఉచితంగా పంపిణీ చేసేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. పోలీస్ శాఖ సహకారంతో గిరి ప్రదర్శన, అమ్మవారి ఊరేంగింపునకు ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నామన్నారు. భక్తుల సౌకర్యార్థం సామాన్లు క్లోక్ రూమ్ల సంఖ్య పెంచడం జరిగిందని. 14 కౌంటర్ల ద్వారా లడ్డుల విక్రయానికి ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. 850 మంది నాయి బ్రాహ్మణులతో 24 గంటలు కేశఖండన కేంద్రం నిర్వహించడం తో పాటు భవానీ భక్తుల సౌకర్యార్థం ఈ ఏడాది 20 లక్షల లడ్డులు సిద్ధం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

సంక్షేమ బోర్డు పునరుద్ధరించాలి

-చీర్ల రామస్వామి

విశాలాంధ్ర-విజయవాడ: భవన నిర్మాణ కార్మికల సంక్షేమ బోర్డు పనురుద్ధరించకపోతే ఉద్యమాలు తప్పవని విజయవాడ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి చీర్ల రామస్వామి కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సంక్షేమ బోర్డు పునరుద్ధరించాలి, 45 వేల క్లైములు పరిష్కరించాలని విజయవాడ బీఆర్టీఎస్ రోడ్డు భాను నగర్‌లో సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజువారీ పనులు లేక తమ కుటుంబంలోని ఆర్థిక పరిస్థితులు అల్లకల్లోంగా ఉన్నాయని , తమ బిడ్డలు బ్రతుకులు దారుణంగా ఉన్నాయని సంక్షేమ బోర్డు, యూనియన్ కార్డు ద్వారా క్లైములు ద్వారా లబ్ది పొందేవారమని వివరించారు.యూనియన్ నగర అధ్యక్షుడు బెవర శ్రీనివాసరావు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల బ్రతుకులు రోడ్ల మీద పడుతుంటే కూటమి ప్రభుత్వం చోద్యం చూస్తోందని, కార్మికుల ఆకలి మంటలు నిప్పు కనికిల రగలక ముందే బోర్డు చైర్మన్‌ను ఏర్పాటు చేసి సమస్యలు తీర్చాలని హితవు పలికారు .ఈ కార్యక్రమంలో చల్లా వెంకటరమణ, రెడపంగు ప్రభుదాన్, శ్రీనులతో పాటు కార్మికులు తదితరులు పాల్గొన్నారు

మాక్ అసెంబ్లీలో పాల్గొన్న చల్లపల్లి గురుకుల పాఠశాల విద్యార్థిని పల్లవి

విశాలాంధ్ర-చల్లపల్లి : చల్లపల్లి గురుకుల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న డి.పల్లవి అమరావతిలో జరిగిన మాక్ అసెంబ్లీ కార్యక్రమంలో అవనిగడ్డ నియోజకవర్గం నుంచీ పాల్గొని అసెంబ్లీలో ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించింది. మాక్ అసెంబ్లీలో చక్కగా ఉపన్యసించిన విద్యార్థి పల్లవిని ప్రిన్సి పాల్ కె.విజయలక్ష్మి, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

వివాదాస్పద చెరువు చుట్టూ కట్టలు తొలగింపు

విశాలాంధ్ర-చల్లపల్లి : చల్లపల్లి మండలం లక్ష్మీపురం శివారు చింతలమడలోని డ్రెయినేజీ పోరంబోకు భూముల్లో వివాదాస్పద చెరువు సమస్య కొలిక్కివచ్చింది. చెరువు తవ్వకాన్ని తొలిను ంచీ వ్యతిరేకిస్తున్న రైతాంగం అనేక పర్యాయాలు ఆందోళన నిర్వహించి కలెక్టర్, ఎమ్మెల్యే, అధికారులకు ఫిర్యాదులు చేసిన నేపథ్యంలో ఎట్టకేలకు అధికారులు చెరువు కట్టలు తొలగించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో చెరువు తవ్వినప్పటికీ అప్పట్లో చెరువు తవ్వకంపై అనేక ఆందోళనలు జరిగాయి. అప్పట్లో చెరువు కట్టలు కొంతమేర తొలగించగా, మళ్లీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చెరువు చుట్టూ కట్టలు పోసి పటిష్టపరిచి మత్స్య ఉత్పత్తులు పెంచేందుకు ఏర్పాట్లు చేస్తుండటంతో రైతాంగం అభ్యంతరం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. చల్లపల్లి తహసీల్దార్ డి.వనజాక్షి, డ్రైనేజీ ఈఈ కిరణ్బాబు, డీఈఈ బాబూనాయక్, ఏఈ చిరం జీవిల ఆధ్వర్యంలో ప్రొక్లెయిన్, జేసీబీలతో చెరువు కట్టల తొలగింపు గురువారం ఉదయం చేపట్టారు. పోలీసు బందోస్తు నడుమ రెవెన్యూ, డ్రైనేజీ అధికారులు పనులను పర్య వేక్షించారు. సాయంత్రం వరకూ చెరువు కట్టల తొలగింపు ప్రక్రియ జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరి ఘంటసాల కృష్ణమోహన్, వీఆర్వోలు తూము శ్రీనివాసరావు, ప్రతిమ, హెచ్సీ పాండు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాడిన సైనికుడు ప్రత్తిపాటి : జి కోటేశ్వరరావు

విశాలాంధ్ర-విజయవాడ: నిరంతరం ప్రజలతో మమేకమై స్థానిక సమస్యలపై సైనికుడిగా పోరాడిన ప్రజా నాయకుడు ప్రత్తిపాటి బజార్ అని సీపీఐ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు తెలిపారు. ప్రత్తిపాటి 25వ వర్ధంతి సందర్భముగా పార్టీ 47వ డివిజన్ శాఖ ఆధ్వర్యంలో ఆయన కుటుంబసభ్యుల సహకారంతో డివిజన్ కార్యదర్శి ఆర్ మైఖేల్ అధ్యక్షతన జరిగిన పేదలకు చీరల పంపిణి కార్యక్రమంలో జి కోటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటి విజయవాడ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతలైన తమ్మిన పోతరాజు, ఉప్పలపాటి రామచంద్ర రాజుల స్ఫూర్తితో కమ్యూనిస్టు భావజాలానికి ప్రత్తిపాటి ఆకర్షితుడై అఖిల భారత యువజన సమాఖ్య, నగర సహాయ కార్యదర్శి గా పనిచేస్తూ ప్రజా ఉద్యమాలలో చాల చురుకైన పాత్ర పోషించారని గుర్తు చేశారు. ఈ క్రమంలో డివిజన్ పార్టీ బలోపేతానికి నాటి ప్రజా ప్రతినిధులు తనోజ్ దాస్, కాకర్లపూడి సుబ్బరాజు సహకారంతో పెద్దఎత్తున కృషి చేశారని అన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకోని ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగర పార్టీ సీనియర్ నాయకులు ఆర్.యాకోబు, నగర కార్యవర్గ సభ్యులు ఎస్ కె నజీర్, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర నాయకులు ఆర్ పిచ్చయ్య, స్థానిక డివిజన్ పార్టీ నాయకులు ఆర్ ప్రభుదాస్, పి సోమేశ్వరరావు, ఎన్ సూరిబాబు, ఎ వెంకటేశ్వరావు, వి రామారావు, ఎస్ కె అల్లాబక్షు, చీర్ల రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

విశాలాంధ్ర-గుడివాడ : మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై కోటి సంతకాల సేకరణను వైకాపా నాయకులు సంతకాలు సేకరించారు. గురువారం స్థానిక ముబారక్ సెంటర్లో కోటి సంతకాల సేకరణను వైయస్సార్ సిపి అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పిలుపు మేరకు, కొడాలి నాని అదేశాల మేరకు వైసిపి పట్టణ అధ్యక్షులు గొర్ల శ్రీను, కృష్ణాజిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఖాసిం (అబు), ఎస్.కె అలీసాహెబ్(బాజీ) ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను అడ్డుకునేందుకు కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమానికి ప్రజల నుంచి పెద్ద ఎత్తున స్పందన వస్తుందన్నారు. మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కృషితో సాకారమైన కొత్త మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరిస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై వెనక్కి తగ్గేదాకా పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో షమ్ము, భాష, చుండూరి శేఖర్, రమణకుమార్, తదితరులు పాల్గొన్నారు.

11, 015 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ పూర్తి : ఏఎ ఎస్. జెన్నీ

విశాలాంధ్ర-పెదన : ఖరీఫ్ సీజన్ లో పెదన మండల పరిధిలో 64 వేల మెట్రిక్ టన్నుల వరి సేకరణ అంచనాగా నిర్ణయించినట్లు పెదన వ్యవ సాయ అధికారిణి సజ్జా.జెన్నీ వెల్లడించారు. మండలంలో మొత్తం 18 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 1790 మంది రైతుల నుంచి ఇప్పటివరకు మొత్తం 11,015 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు ఏ ఓ తెలిపారు.

పేరు మార్పు

గౌరిపర్తి రాజేశ్వరి, భర్త గౌరిపర్తి లాజర్‌బాబు, డోర్‌నెంబర్ 1-578 , మల్లంపల్లి గ్రామము, ఘంటశాల మండలం, కృష్ణాజిల్లా-521150. **గౌరివర్తి రాజేశ్వరి** అనే నాకు గౌరివర్తి లాజర్‌బాబుతో వివాహం తరువాత నా పేరు **గౌరిపర్తి రాజ్యలక్ష్మీగా** మారినది. నా ఆదార్ కార్డులో కూడా **గౌరిపర్తి రాజ్యలక్ష్మీగానే** నమోదైంది. గౌరిపర్తి రాజేశ్వరి అయిన గౌరిపర్తి రాజ్యలక్ష్మీ అయిన నేనే తెలియపరుస్తున్నాను. ఇకపై నన్ను **గౌరిపర్తి రాజ్యలక్ష్మీగా** పిలవాలనీ తెలియజేస్తున్నాను.

గౌరిపర్తి రాజ్యలక్ష్మీ, భర్త లాజర్‌బాబు
డోర్ నెం 1-578, మల్లంపల్లి గ్రామము,
ఘంటశాల మండలం, కృష్ణాజిల్లా. 521150
ఫోన్ నెంబర్ : 9603027568.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-మైలవరం : ఎన్టీఆర్ హరిజనవాడలో ఓలేటి వెంకటేశ్వరరావు గురువారం అకాల మరణం చెందగా, సమాచారం అందిన వెంటనే తెలుగు యువత అధ్యక్షుడు లంక లితీష్ వెంటనే వెంకటేశ్వర కుటుంబాన్ని పరామర్శించారు. ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ స్ఫూర్తితో వెంకటేశ్వరరావు కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయం ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి దూరు బాలకృష్ణ,నూతక్కి సతీష్, ఎక్స్ వార్డ్ మెంబర్ బుద్దే సుధాకర్, తమ్మంద్రు ఎలిజర్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ దినోత్సవ పోటీల్లో విద్యార్థిని ప్రతిభ

విశాలాంధ్ర-విస్సన్నపేట : భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాల విద్యాశాఖ నిర్వహించిన పోటీల్లో తమ పాఠశాలకు చెందిన విద్యార్థిని విజేతగా నిలిచినట్లు నరసాపురం బిఆర్.అంబేడ్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ఎంబిడి.శ్యామల తెలిపారు. వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ పోటీలు నిర్వహించగా, నియోజకవర్గ స్థాయిలో తమ పాఠశాలకు చెందిన పి.ప్రణీత(పదవ తరగతి) ప్రతిభ కనబరిచి, ద్వితీయస్థానం పొందటంతోపాటు, నియోజకవర్గస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆమె వివరించారు.

రైతన్న సేవలో మన మంచి ప్రభుత్వం

విశాలాంధ్ర-తిరువూరు: అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ సాగ భూమి కలిగి ఉన్న భూ యజమాని రైతు కుటుంబాలకు అటవీ భూమి సాగుదారు కుటుంబాలకు అన్నదాత సుఖీభవ పథకం కింద సంవత్సరానికి రూ.20 వేలు ఆర్థిక సాయం కల్పిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మల్లెల శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు దుబ్బాక వెంకటేశ్వరరావు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తాళ్లూరు రామారావు, పిఎసిఎస్ అధ్యక్షులు కంచి రఘు ప్రవీణ్, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు,వ్యవసాయ అధికారులు పాల్గొని రైతులకు అవగాహన కల్పించారు.

ఉపాధ్యాయుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

విశాలాంధ్ర కంకిపాడు : ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఎస్టియు కృష్ణా జిల్లా అధ్యక్షులు పేకా ఇమ్మానియేలు విజ్ఞప్తి చేశారు. ఉయ్యూరు మండలంలోని ముదునూరు బోళ్ల పాడు కలవపాముల కాటూరు గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలో ఎస్టీయూ సభ్యత్వ నమోదు చేపట్టారు. ఉపాధ్యాయుల ప్రధాన డిమాండ్లైన 12వ పేయర్స్ కమిషన్ ఏర్పాటు చేయాలని, సిపిఎస్ రద్దు చేయాలని బకాయి ఉన్న మూడు డిఎలు విడుదల చేయాలని ఉపాధ్యాయులపై యాప్లభారం తగ్గించాలని ఐఆర్ వెంటనే ప్రకటించాలని ఉపాధ్యాయులను అదనపు పనులకు వినియోగించరాదని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా ఉపాధ్యక్షులు పి సుగుణాకరరావు, ఉయ్యూరు మండల అధ్యక్షులు షేక్ సిలార్ సాహెబ్, టి రమేష్, పి సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

బొబ్బా గోవర్ధన్ సహకారంతో ఎడ్లంక గ్రామానికి కాజ్ వే నిర్మాణం

విశాలాంధ్ర-అవనిగడ్డ: వరదలతో కొట్టుకు పోయిన ఏడ్లంక కాజ్వే నిర్మాణానికి తెలుగుదేశం పార్టీ నాయకులు బొబ్బా గోవర్ధన్ నిధులు సమకూర్చారు. దారి లేక రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఎడ్లంక వాసుల ఇబ్బందులు తొలగించేందుకు ఇదే ప్రాంతానికి చెందిన బొబ్బా గవర్ధన్ ముందుకు వచ్చారు. కాజ్వే కొట్టుకు పోవడంతో పాఠశాలలకు వెళ్ళే విద్యార్థులు, పనులకు వెళ్ళే మహిళలు నదిలో దిగి వెళ్లాల్సి వస్తోందని, పోటు సమయంలో మహిళలు నది దాటేందుకు తీవ్ర అవస్థలు పడాల్సి వస్తుందని గ్రామస్తులు , అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం కార్యాలయానికి వచ్చి బొబ్బా గోవర్ధన్ కు తెలిపారు.. తన స్వగ్రామమైన ఎడ్లంక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న బొబ్బా గోవర్ధన్ కొట్టుకుపోయిన కాజ్వేను తాను పునరుద్ధరణ చేస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు.. గురువారం కాజ్వే పునరుద్ధరణ పనులు తెలుగుదేశం నేతలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, పర్చూరి దుర్గా ప్రసాద్,అడపా శ్రీను, మోదుమూడి మాధవరావు, పీతా వెంకటేశ్వరరావు, మునిపల్లి చంద్రశేఖర రావు, మునిపల్లి చంటి, ఏలియా, కనగాల సత్యం బాబు, కైతేపల్లి మురళి, నరసింహారావు, మెరుగు సోమిరెడ్డి, రంగనాథ్, తదితరులు పాల్గొన్నారు.

ధర్నాకు తరలివెళ్లిన వ్యవసాయ కార్మికులు

విశాలాంధ్ర-విజయవాడ: పేదలకు చెందిన అసైన్డ్ భూములను కార్పొరేట్ వ్యక్తులకు కట్టబెట్టే 77 చట్ట సవరణను వ్యతిరేకిస్తూ వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో గురువారం మంగళగిరి సీసీఎల్ కార్యాలయము వద్ద నిర్వహించిన ధర్నాకు కొత్తూరు తాడేపల్లి, పలు గ్రామాల నుండి వ్యవసాయ కార్మికులు పెద్దఎత్తున తలిరివెళ్లారు.ఈ ధర్నాలో వ్యవసాయ కార్మిక సంఘం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ఉప్పే నరసింహారావు , గిరిజన సమాఖ్య జిల్లా నాయకుడు భూక్య దేశీయ, చేబ్రోలు రాంబాబు, శివా నాయక్, అమిరియా, తుపాకుల రాయప్ప , లావూరు తీర్పి, ఇండ్ల లక్ష్మి, రాచగిరి మంగా, చౌటూరి అంకమ్మ ,చీకటి సమాధానం, చిగురుపల్లి కోటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

రోడ్ల నిర్మాణానికి రూ.2 వేల కోట్లు

ఎంపీ వల్లభనేని బాలశౌరి

విశాలాంధ్ర - గుడివాడ : గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని ఎంపి వల్లభనేని బాలశౌరి అన్నారు. గురువారం గుడ్లవల్లేరు మండలంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, ఎమ్మెల్యే వెనిగండ్ల రాములతో కలసి ఎంపి వల్లభనేని బాలశౌరి పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. తోలుత మండలంలోని పశుబోట్లవానిపాలెం గ్రామంలో రాష్ట్రీయ గోకుల్‌మిషన్ గర్భకోస వ్యాధుల చికిత్స శిబిరాన్ని ప్రారంభించి పాడి రైతులకు మినరల్ మిక్చర్ ప్యాకెట్లు, డివార్మిషన్ మందులు పంపిణీ చేశారు. అనంతరం వెనుతురుమిల్లి గ్రామంలో ఎనర్జీఎస్ విధులు రూ.16.09 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డు,రూ. ఐదు లక్షల నిధులతో ఏర్పాటుచేసిన ఆర్వో వాటర్ ప్లాంట్, దేశాయిపేట గ్రామంలో రూ.16 లక్షల ఎనర్జీఎస్ నిధులతో నిర్మించిన అంతర్గత రహదారులను ప్రారంభించారు. ఈ సందర్భంగా పలు చోట్ల ఎంపీ బాలశౌరి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఎనర్జీఎస్ నిధులను పక్కదారి పట్టించేదన్నారు. రోడ్ల సమస్య తీవ్రతను గుర్తించిన సీఎం, డిప్యూటీ సీఎంల చొరవతో 4వేల కోట్ల నిధులతో గ్రామాల్లో రోడ్ల అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. గ్రామాల్లో కనెక్టివిటీ రోడ్ల నిర్మాణానికి త్వరలో జీవో రానుందన్నారు. బడ్జెట్‌లో 2వేల కోట్లు మంజూరు కానున్నాయన్నారు. ఈ కార్యక్రమాల్లో జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, గుడ్లవల్లేరు టిడిపి అధ్యక్షుడు కొసరాజు బాపయ్యచౌదరి, మార్కెట్ యార్డ్ చైర్మన్ పొట్లూరి రవి, టిడిపి నాయకులు సాయన పుష్పావతి,చేకూరు జగన్‌మోహన్‌రావు, నిమ్మగడ్డ సత్యసాయి, పోలవరపు వెంకట్రావు నాయకులు, పాల్గొన్నారు.

పాత ఆర్ఆర్ పేటలో బబుల్స్‌తో తాగునీరు పంపిణీ

ప్రతిరోజూ కచ్చితంగా తాగునీటి పరీక్షలు నిర్వహించాలి

అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి : నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగరంలోని పాత రాజరాజేశ్వరి పేటలో బబుల్స్ ద్వారా శుద్ధమైన తాగునీరు పంపిణీ చేస్తూ, ప్రతి రోజూ కచ్చితంగా తాగునీటి పరీక్షలు నిర్వహించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశించారు. స్థానిక పాత రాజరాజేశ్వరిపేటలో కమిషనర్ గురువారం పర్యటించి తాగునీటి సరఫరా నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలతో మాట్లాడి తాగునీటి సరఫరా ఎలా ఉందని, రంగు మారిన నీరు ఏమైనా వస్తుందా? వివరాలు అడిగి తెలుసుకున్నారు. తాగునీటి సరఫరా అయ్యే పైపులైన్లను మార్చి, కొత్తగా వేస్తున్న పైపులైన్లు పనులను పరిశీలించారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ కె.ప్రభుదాస్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.అర్జునరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె.శ్రీనివాస్, మెడికల్ హెల్త్ ఆఫీసర్ డా.అన్నపూర్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

ఏకగ్రీవంగా ఎన్‌జివోస్ ఎన్నికలు

విశాలాంధ్ర-గుడివాడ : ఎన్జీవోస్ అసోసియేషన్ గుడివాడ తాలూకా యూనిట్ ఎన్నికలు గురువారం ఏకగ్రీవంగా జరిగాయి. అసోసియేషన్ జిల్లా నాయకులు షేక్ ఫరీద్‌భాష ఎన్నికల అధికారిగా వ్యవహరించగా, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉల్లి కృష్ణ ఎన్నికలను పర్యవేక్షించారు. గుడివాడ ఎన్జీవో హెూంలో జరిగిన ఎన్నికల నిర్ణీత సమయానికి అన్ని పోస్టులకు కెపి రావు, రాజేంద్రప్రసాద్ ప్యానల్ మాత్రమే నామినేషన్లు వేశారు. ఇతర నామినేషన్ లేకపోవడంతో వారి ప్యానెల్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఫరీద్ భాషా, ఉల్లి కృష్ణ ప్రకటించారు. ఇప్పటివరకు 18 సార్లు గుడివాడ తాలూకా యూనిట్కు ఎన్నికలు జరగగా వరసగా నాలుగోసారి రాజేంద్రప్రసాద్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక కావడం విశేషం. అసోసియేషన్ గుడివాడ తాలూకా యూని ఉపాధ్యక్షులుగా కంచర్ల మహేష్, తాడి పాపయ్య, విక్టర్ బాబు, జాయింట్ సెక్రెటరీలుగా నిర్మల, విద్యావతి, మనోజ్, వెంకటాద్రి, రమేష్, కమిటీ సభ్యులు తదితరులు ఎన్నికైయారు.

CHANGE OF SURNAME

I, AVUTU SWAPNA (OLD NAME) W/o. SURENDRA REDDY, Resident of D.No. 1-81, Nunna, Vijayawada (R) NTD District-521212, A.P. I Have Changed My Surname as AVUTHU SWAPNA (New Surname) W/o. SURENDRA REDDY, Hereafter My Name is Know as AVUTHU SWAPNA (NEW NAME) W/o. SURENDRA REDDY.

CHANGE OF SURNAME

I, AVUTU SURENDRA REDDY (OLD NAME) S/o. BHASKARA REDDY, Resident of D.No. 1-81, Nunna, Vijayawada (R) NTD District-521212, A.P. I Have Changed My Surname as AVUTHU SURENDRA REDDY (New Surname) S/o. BHASKARA REDDY, Hereafter My Name is Know as AVUTHU SURENDRA REDDY (NEW NAME) S/o. BHASKARA REDDY.

CHANGE OF SURNAME

I, AVUTU SIRI (OLD NAME) D/o. SURENDRA REDDY, Resident of D.No. 1-81, Nunna, Vijayawada (R) NTD District-521212, A.P. I Have Changed My Surname as AVUTHU SIRI (New Surname) D/o. SURENDRA REDDY, Hereafter My Name is Know as AVUTHU SIRI (NEW NAME) D/o. SURENDRA REDDY.

VASTU HOUSING FINANCE

వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

యూనిట్ 203 & 204, 2 వ అంతస్తు, "ఏ" వింగ్, నవభారత్ ఎస్టేట్, జకారియా బందర్ రోడ్, సేవ్రి (వెస్ట్), ముంబై 400015. మహారాష్ట్ర. సిఐఎన్ నం. : యు65922ఎంహెచ్2005పిఎల్‌సి272501

స్థిర ఆస్తుల విక్రయం కొరకు అమ్మకపు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 8(6)తో చదివే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 కింద స్థిర ఆస్తుల ఇ-వేలం విక్రయ నోటీసు.
సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తాకట్టు పెట్టబడిన ఈ కింద ప్రస్తావించిన స్థిర ఆస్తులు వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి భౌతికంగా స్వాధీనంలోకి తీసుకోవడమైనది. సదరు హామీగా పెట్టిన ఆస్తులను 'ఎచ్చట ఉన్నది ఉన్నట్లు', "ఏముంటే అది', 'అక్కడ ఉన్నది ఏమైనా' ప్రాతిపదికపై ఇ-వేలం ద్వారా విక్రయించబడునని ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు(లు)కు నోటీసు ఇవ్వడమైనది.
మేము https://sarfaesi.auctiontiger.net వెబ్‌సైట్ ద్వారా బహిరంగ ఇ-వేలం నిర్వహించబోతున్నామని సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయడమైనది.

వ. నం.	ఎకౌంట్ నం. మరియు రుణగ్రహీత, సహ-రుణగ్రహీత, తనఖాదారుల పేరు	13(2) సెక్షన్ కింద డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి & తేదీ మరియు భౌతిక స్వాధీనత తేదీ	ఆస్తి/ఆస్తుల యొక్క వివరాలు	రిజర్వు ధర, ధరావత్తు సొమ్ము డిపాజిట్ (రూ.లలో)	ఇ-వేలం తేదీ మరియు సమయం, ఇఎండి సమర్పణకు చివరి తేదీ, తనిఖీ తేదీ
1.	LP000000036908 రాఘవేంద్రరావు పొన్నూరు (రుణగ్రహీత), నాగ హరిత సునంద పొన్నూరు (సహ-రుణగ్రహీత)	డిమాండ్ నోటీసు తేదీ : 22-జూన్-22 & 05-జూన్ 22 నాటికి రూ.658395.35 + వడ్డీ, వ్యయం వగైరా & 30-డిసెంబరు-23	ఆంధ్రప్రదేశ్, 521120, కృష్ణా జిల్లా నాగాయలంక, సాయిబాబా గుడి దగ్గర, నాగాయలంక మండలం మరియు గ్రామ పంచాయతీ ఆర్.ఎస్.నం.122-1లో ఉన్న డోర్ నం.3-165, తూర్పు భాగం. 87.25 చదరపు గజాల విస్తీర్ణం.	రూ.550000/- రూ.55000/-	13/డిసెంబరు/2025, సమయం: ఉ.11.00 గం. నుంచి సా.4:00, 12-డిసెంబరు-2025 సా.5:00 గం. వరకు. 05-డిసెంబరు-2025

1. ఆసక్తిగల పార్టీలు / బిడ్డర్లు అందరూ https://sarfaesi.auctiontiger.net వెబ్‌సైట్‌ను సందర్శించవలసిందిగా అభ్యర్థించడమైనది.
ఇ-వేలంపై వివరాలు, సహాయం, విధానం మరియు ఆన్‌లైన్ శిక్షణ కోసం, కాబోరు బిడ్డర్లు ఎం/ఎస్. ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ (ఆక్షన్ టైగర్)ను సంప్రదించవచ్చు. చిరునామా: ప్రధాన కార్యాలయం: బి-705, వాల్ స్ట్రీట్ -2, ఓరియంట్ క్లబ్ ఎదుట, గుజరాత్ కాలేజీ దగ్గర, ఎల్లిస్ బ్రిడ్జ్, అహ్మదాబాద్ - 380 006, గుజరాత్ (ఇండియా). సంప్రదించు వ్యక్తి : శ్రీ రామ్ శర్మ, కాంటాక్ట్ నంబర్: 8000023297/9265562818/9265562821/079-68136842/6869. ఇమెయిల్ ఐడి: ramprasad@auctiontiger.net , support@auctiontiger.net. 2. ఇ-వేలంలో పాల్గొనడానికి నిబంధనలు మరియు షరతులపై మరిన్ని వివరాల కోసం దయచేసి https://sarfaesi.auctiontiger.net ని సందర్శించండి. 3. ఆస్తి గురించి మరిన్ని వివరాలకు దయచేసి సంప్రదించవలసినంది అధీకృత అధికారి సత్యనారాయణ గుంపుల/ నేలపల్లి రాజురెడ్డి సంప్రదించు నం: 9703143434/ 9949600034

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) ప్రకారం ఇది చట్టబద్ధమైన 15 రోజుల విక్రయ నోటీసు కూడా

తేదీ : 28.11.2025
ప్రదేశము : కృష్ణా

అధీకృత అధికారి
వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

రైతులను ఇబ్బంది పెట్టొద్దు : జేసీ నవీన్

విశాలాంధ్ర,ఉయ్యూరు : ధాన్యం కొనుగోళ్లు, మద్దతు ధర, తేమశాతంకు సంబంధించి రైతులను ఏవిధమైన ఇబ్బందులకు గురిచేయవద్దని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్ కుమార్ మిల్లర్లుకు సూచించారు. ఉయ్యూరు రెవెన్యూ డివిజన్ మండలాల పరిధిలో రైస్ మిల్లర్లతో గురువారం మున్సిపల్ కార్యాలయం ఆవరణలో సమావేశము నిర్వహించి ధాన్యం సేకరణకు సంబందించి పలు అంశాలపై సూచనలు చేశారు. మిల్లుల వద్ద ధాన్యం తేమశాతం, దిగమతి, గోనెసంచుల లభ్యతపై మాట్లాడారు. రైతులను ఇబ్బంది పెట్టకుండా ధాన్యం తీసుకోవాలన్నా రు. ఆర్డీఓ బిఎస్ హేలా షారోన్, సివిల్ సప్లైస్ డీఎం టి.శివరామ ప్రసాద్, తహసీల్దార్లు, సివిల్ సప్లైస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

రైతులు అధైర్య పడవద్దు :

పండించిన ప్రతి ధాన్యం గింజ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, పక్వానికి రాని ధాన్యం కోయించి రైతులు తొందరపడవద్దని జాయింట్ కలెక్టర్ నవీన్కుమార్ విజ్ఞప్తిచేశారు. కోతకోసి రాసులుపోసి, గోనె సంచుల్లో నిల్వ ఉంచిన ధాన్యం మిల్లులకు పంపేందుకు రైతుల ఇబ్బందులను జేసీ దృష్టికి తీసుకువెళ్లగా స్పందించిన ఆయన మాట్లాడారు. రైతులకు ఏవిధమైన ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. కోతకోసి ధాన్యం ఆరెబెట్టి తేమే శాతం తక్కువ ఉండేలా చూడాలని, తుపా ను వల్ల మన ప్రాంతానికి ముప్పు ఉండదని వాతావరణ శాఖ సమాచారం ఉంద న్నారు. రైతులు తొందరపడి కోతలో కోయించవద్దన్నారు.

రికార్డుల పరిశీలన :

ఉయ్యూరు ఆర్డీఓ కార్యాలయంలో రికార్డులు జిల్లా జాయింట్ కలక్టర్ ఎం. నవీన్ కుమార్ గురువారం పరిశీలిం చారు. రికార్డుల నెలవారీ నివేదికలు, ట్రెజరీబిల్లు రిజిష్టర్, టూర్ ప్రోగ్రామ్ రిజిష్టర్ పరిశీలించారు.

పోలింగ్ కేంద్ర అధికారులకు గుర్తింపు కార్డులు

విశాలాంధ్ర, కూచిపూడి : గ్రామాల్లోని 54 పోలింగ్ కేంద్రాల అధికారుల (బిఎల్ఓ)కు గుర్తింపు కారులను గురువారం పంపిణీ చేశారు. మండల అసిస్టెంట్ ఎలక్ట్రోల్ అధికారి, తహసిల్దార్ కే మస్తాన్ పరోక్ష పర్యవేక్షణలో ఆర్ఐఏ విజయ్ దుర్గ, జూనియర్ అసిస్టెంట్లు సుమంత్, ఖతీజాలు గుర్తింపు కార్డులను అందజేశారు. 2002 నుంచి మార్పులు, తొలగింపులు క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. అలాగే ఓటరు లిస్టులను అప్గ్రేడ్ చేయాల్సిందిగా సూచించారు.

అగ్ని ప్రమాదాల నివారణకు అవగాహన

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర ఆదేశాల మేరకు నగరంలో అగ్ని ప్రమాదాల నివారణకు గురువారం స్థానిక అజిత్సింగ్ నగర్లో ముందస్తు జాగ్రత్త చర్యలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్థానిక రవీంద్ర సినిమ థియేటర్ను వీఎంసీ అగ్నిమాపక అధికారులు ఆకస్మిక తనిఖీ చేసి అగ్నిమాపక యంత్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అగ్ని ప్రమాదం జరగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన నివారణ చర్యలు, అగ్ని ప్రమాద నివారణ పరికరాలను ఉపయోగించే విధానం, అగ్ని ప్రమాదం జరిగినప్పుడు మంటలను అర్పాల్సిన తీరు, అందుకు ఎలాంటి పరికరాలను ఉపయోగించాలి, అగ్ని ప్రమాదం జరగకుండా కాంప్లెక్స్ చుట్టూ ఫైర్ సేఫ్టీ మెజర్స్ ఏమేం ఉండాలి వంటి విషయాలపై వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫైర్ ఆఫీసర్ మల్యాద్రి, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ కె.నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆకాశంలో మబ్బులు... ఆందోళనలో రైతులు

విశాలాంధ్ర -పమిడిముక్కల: ఆకాశంలో మబ్బులు కమ్ముతూ వాతావరణ శాఖ తుఫాన్ హెచ్చరికల తో వరి కోతలు ముమ్మరం గా జరుగుతూ కొంత మంది కట్టివేత కట్టి కుప్పలు వేసే హడావుడి లో రైతులు కూలీలు దొరకక ఆందోళన చెందుతున్నారు. మండలం మొత్తం మీద 20,450 ఎకరాల్లో వరి సాగు చేస్తున్నారు.ప్రస్తుతం కూలీలు కొరత హెచ్చు కూలీ భరించలేక యంత్రాలతో కోయుటకే రైతులు మొగ్గు చూపుతున్నారు.ఈ నేపథ్యంలో పక్క రైతు పొలంలో యంత్రాలతో కోయిస్తున్నారని మరల యంత్రాలు వస్తాయో,రావో ని పక్వానికి రాని ధాన్యాన్ని సైతం రైతులు కోయిస్తున్నారు. ధాన్యం ఆరబెట్టుటకు అవకాశం లేక తేమశాతం ఎక్కువగా ఉంటుందని గ్రామాలలో రోడ్ల పైన ధాన్యాన్ని ఆరబెడుతున్నారు. మబ్బులు చూస్తుంటే గుండె దడ పుట్టి ప్రభుత్వ మద్దతు ధర రాకపోయినా ఎంతోకొంత వస్తుందిలే అని మిల్లర్లకు తక్కువ ధరకు ధాన్యాన్ని రైతులు అమ్మేస్తున్నారు. కొనుగోలు లేకపోవడంతో గ్రామాలలో ధాన్యం నిల్వలు పేరుకుపోయాయి. రైతు సేవ కేంద్రాలలో సంచుల కొరత ఏర్పడింది. అధికారులు మాత్రం పక్వానికి రాని ధాన్యాన్ని కోత కోయవద్దని దానికి బాధ్యత ఎవరు వహించారని చెబుతున్నారు. ఇటీవల మంత్రి నాదెండ్ల మనోహర్ తాడంకి వచ్చినప్పుడు ధాన్యాన్ని చూసి రైతులు అధైర్పడవద్దని ప్రతి గింజ కొనుగోలు చేస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ కపిలేశ్వరపురం తనిఖీ కొచ్చినప్పుడు రైతు సేవా కేంద్రాన్ని పరిశీలించి పక్వానికి రాని ధాన్యాన్ని కోత కోయవద్దని యంత్రాలు రావు అని బాధ వద్దని మరల యంత్రాలను తీసుకువచ్చే బాధ్యత తీసుకుంటామని తెలిపారు.

బాల్య వివాహాలు అనర్థదాయకం

విశాలాంధ్ర, కూచిపూడి : మొవ్వ పిఎం శ్రీ శ్రీ మండవ కనకయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఎస్ఐ పి శిరీష ఆధ్వర్యంలో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా సమావేశం నిర్వహించారు. బాల్యవివాహ రహిత ఆంధ్రప్రదేశ్గా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. గ్రామాలలో బాల్య వివాహాలు ఎవరైనానిర్వహిస్తేఆ సమాచారం తమకు అందజేయాలని ఆమె పిల్లలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు పసుపులేటి శివ కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది విద్యార్థులతోపాటు పాల్గొన్నారు.

'బాల్ వివాహ్ ముక్తి భారత్'

విశాలాంధ్ర, కూచిపూడి : వాసవ్య మహిళా మండలి (విజయవాడ) ఆధ్వర్యంలో బాల్యవివాహాలు నిర్మూలించే లక్ష్యంలోభాగంగాగురువారం మొవ్వ పి యం శ్రీ శ్రీ మండవ కనకయ్య జిల్లా పరిషత్ హై స్కూల్లో "బాల్ వివాహ ముక్తి భారత్" కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన100 రోజులు ఇంటెన్సివ్ యాక్షన్ ప్లాన్ తో ఈ కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించి వారితో బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలోవాసవ్య మహిళామండలికృష్ణాజిల్లా ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సిహెచ్ ఉషారాణి, సి. ఎస్. డబ్ల్యూ. ఆర్ దివ్య, పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు పసుపులేటి శివ కోటేశ్వరరావు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఆశ వర్కర్లు, పాల్గొన్నారు.

నేడు మండలపరిషత్ సమావేశం

విశాలాంధ్ర-విస్సన్నపేట : విస్సన్నపేట మండలపరిషత్తు సర్వసభ్య సమావేశం ఈనెల 28వ తేదీన నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సిహెచ్.చిన్నరాట్నాలు తెలిపారు. సాయంత్రం 3గంటలకు ఎంపీపీ పిల్లి మెర్సీ వనజాక్షి అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి సభ్యులు, అన్నిశాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.

అంగన్వాడీ సహాయకురాలి పోస్టులకు దరఖాస్తులు



విశాలాంధ్ర-బంటుమిల్లి :- బంటుమిల్లి ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న సహాయకురాలి పోస్టులకు దరఖాస్తులు చేసుకోవచ్చని బంటుమిల్లి, కృత్తివెన్ను, పెడన మండలాల ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారిణి ఎం సముద్రవేణి గురువారం తెలిపారు. అర్తమూరు 1 అంగన్వాడీ కేంద్రంలో ఓసి వివాహిత మహిళా, చినతుమ్మిడి గ్రామ అంగన్వాడీ కేంద్రంలో బిసి (డి) వివాహిత మహిళా సహయకురాలిగా విదులు నిర్వహించుటకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామన్నారు. అభ్యర్దులు 10 వ తరగతి ఉత్తీర్ణత పొంది ఉండాలన్నారు. 2025 - 7వ నెల నాటికి 21 సంవత్సరాలు నిండి 35 సంవత్సరాలలోపు వయస్సు ఉండాల న్నారు. బిసి అధ్యార్దులు నూతన కుల దృవీకరణ పత్రం, ఓసి అభ్యర్థులు పదవతరగతి టిసి దృవీకరణ పత్రం, అదే గ్రామానికి చెందినట్లు నివాస దృవీకరణ పత్రం, ఆధార్కార్డు, రేషన్ కార్డు, పాసుపోర్టు సైజ్ ఫొటోలు జతపరిచి, ధ్రువపత్రాలను గెజిటెడ్ అధికారి వారిచే అటెస్ట్ చేసి, రెండు సెట్లను 2025 డిసెంబర్ 3వ తేది సాయంత్రం 5 గంటలలోపు బంటుమిల్లి ఐసీడీఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో పని దినములలో స్వయంగా వచ్చి అందజేయాలని తెలిపారు.

శ్మశాన వాటికకు స్థలం కేటాయించండి

విశాలాంధ్ర, మైలవరం : ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం సబ్జపాడు గ్రామంలో స్మశాన వాటిక స్థలం లేకపోవడంతో బుధవారం ఎమ్మార్పీఎస్ నాయకులు స్మశాన స్థలం కోసం ఎమ్మార్వోను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఎవరైనా మృతి చెందితే,మృతి చెందిన వారిని వాగు వెంబడి దహన సంస్కారాలు చేయాల్సి వస్తుందని, మా ఊరికి కనీసం స్మశానానికి స్థలం లేకపోవడం అనేది ఎంతో ఆవేదన కరంగా ఉందని,వర్షం వచ్చిన కొన్ని సందర్భాలలో వాగు ఎక్కువగా వచ్చి మృతదేహాలు కొట్టుకుపోతున్నాయని, అయినా ఆ వాగు వెంబడే సమాధి కార్యక్రమాలు చేయాల్సి వస్తుందని తెలియజేశారు... స్పందన.. వినతిపత్రం అందుకున్న ఎమ్మార్వో సానుకూలంగా స్పందించి తగిన పరిష్కారం చూపుతానన్నారు..

రైతుల ఇబ్బందులు తక్షణమే పరిష్కరిస్తాం

విశాలాంధ్ర-పమిడిముక్కల: ప్రస్తుత తరుణంలో రైతులు ఎదుర్కొంటున్న ఎలాంటి ఇబ్బందులైన తక్షణమే పరిష్కరించేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నారని గన్నవరం వ్యవసాయ సహాయ సంచాలకులు సునీల్ అన్నారు. గురువారం కపిలేశ్వరపురం రైతు సేవా కేంద్రాన్ని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ రైతులు తమ ధాన్యానికి తేమ శాతమే ప్రమాణమని తెలిపారు. వ్యవసాయాధికారి గణేష్ రెడ్డి పాల్గొన్నారు.

కూచిపూడి నాట్య కళా పీఠంలో ప్రారంభమైన ప్రవేశాలు

విశాలాంధ్ర -కూచిపూడి : పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం కూచిపూడి శ్రీ సిద్ధేంద్ర యోగి నాట్య కళా పీఠంలో 2025-26 విద్యా సంవత్సరానికి నాట్యంలో ప్రవేశాల ప్రక్రియ గురువారం నిర్వహించారు. కూచిపూడి నాట్యంలో సర్టిఫికెట్, డిప్లమో కోర్సు విద్యార్థులకు తప్ప మిగిలిన యక్షగానం, సాత్వికాభినయం, ఎం.పి.ఏ. విద్యార్థిని విద్యార్థులకు దరఖాస్తుల పరిశీలన, ప్రాక్టికల్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈనెల 20తో అపరాధ రుసుంతో అప్లికేషన్ల దాఖలు ముగియటంతో 133 మంది ప్రవేశాలకు దరఖాస్తులు వివిధ గ్రూపులకు చేసుకొన్నారు. దానిలో సర్టిఫికెట్ కోర్సు 47, డిప్లమో 30, యక్షగానం 18, సాత్విక అభినయం 10, ఎం పి ఏ 28 మంది చేరడానికి దరఖాస్తులు ఆన్లైన్లో చేసుకొన్నట్లు వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చింతారవి బాలకృష్ణ తెలిపారు. విద్యార్థుల ఇంటర్వ్యూ కార్యక్రమాన్ని కళా పీఠం ప్రధానాచార్యులు డాక్టర్ ఎం శ్రీనివాసరావు ఆదేశాలతో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చింతా రవి బాలకృష్ణ పర్యవేక్షణలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఏలేశ్వరపుశ్రీనివాసులు, సీనియర్ అసిస్టెంట్ నల్లగుళ్ళ వెంకటేశ్వరరావు, టీచింగ్ అసిస్టెంట్స్ డాక్టర్ వేదాంతం వెంకట దుర్గా భవాని (సంగీతం),పసుమర్తి హరినాధ శాస్త్రి (మృదంగం), గ్రంథాలయ పాలకులు ఏలేశ్వరపు వేంకటేశ్వర ఫణి కుమార్ సహకరించారు.

కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణం సమావేశం

విశాలాంధ్ర-తిరువూరు: స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం పల్లెపాటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ కార్యక్రమం ఆదేశానుసారం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న సంస్థాగత నిర్మాణ కార్యక్రమంలో భాగంగా,ఎన్టీఆర్ జిల్లాలో నిర్వహించిన సమావేశాలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏఐసీసీ పరిశీలకులు రాజ్యసభ సభ్యులు నీరజ్ డాంగి (రాజస్థాన్)తిరువూరు నియోజకవర్గ, మండల స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులతో ప్రతి నాయకులతో ముఖాముఖిగా మాట్లాడటం జరిగింది. నీరజ్ డాంగి మాట్లాడుతూ జిల్లా పార్టీల నాయకులతో సమావేశమైన ఆయన,బూత్ స్థాయి నుంచి మండల, టౌన్,నియోజకవర్గ స్థాయి కార్యవర్గాల ఎంపికపై సమగ్రంగా సమీక్షించారు. ఈ కార్యక్రమంలో బొర్రా కిరణ్ ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,రాజీవ్ రతన్ పరసా పిసిసి ప్రధాన కార్యదర్శి తిరువూరు నియోజకవర్గ సమన్వయకర్త జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్చార్జిలు, యూత్ కాంగ్రెస్, గంజా కృష్ణమోహన్ జాతీయ మానవ హక్కుల ఉపాధ్యక్షులు, బొడ్డు ప్రకాష్ రావు బ్లాక్ కాంగ్రెస్, చక్రాల హరిబాబు యూత్ కాంగ్రెస్, తదితరులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలకు దరఖాస్తులు : ఏఈ పణింద్ర

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలంలోని సొంత ఇంటి స్థలం, ప్రభుత్వం ఇచ్చిన స్థలం ఉన్న ప్రజలు తమ సొంత ఇంటి కల నెరవేర్చుకోవడానికి ప్రభుత్వం ప్రధానమంత్రి ఆవాస్ యోజన(పి ఎం ఏ వై) పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో ఇల్లు నిర్మించుకోవడానికి ఈ నెల ఆఖరి వరకు స్థానిక సచివాలయాలలో దరఖాస్తు చేసుకోవచ్చని గృహ నిర్మాణ శాఖ మండల ఏ ఈ జె ఫణింద్ర ఒక ప్రకటనలో గురువారం తెలిపారు. ఈ విషయమై గ్రామీణ ప్రాంతాలలో సమావేశాలు ఏర్పాటు చేయటం జరిగిందని, అలాగే టామ్ టామ్ ద్వారా ప్రజలకు తెలియపరిచినట్లు ఆయన వివరించారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: మసిముక్కు

విశాలాంధ్ర-పెదపారుపూడి : రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా వారోత్సవాలు ప్రారంభించిన సీఎం నారా చంద్రబాబునాయుడు, ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా ఆదేశాల మేరకు మండలంలో అన్ని గ్రామాలలో ప్రభుత్వం రైతులకు అందించిన అన్నదాత సుఖీభవ పథకంలో భాగంగా సీఎం చంద్రబాబు సందేశమును, ప్రభుత్వం చేస్తున్న సేవలను వివరిస్తూ ముందుకు సాగుతున్నారు.

ఎస్ఆర్ఎంలో అధునాతన ఆసుపత్రి

విశాలాంధ్ర - మంగళగిరి : ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో అధునాతన సౌకర్యాలతో నూతనంగా ఏర్పాటు చేసిన మెడికల్ సెంటర్ (ఆసుపత్రి)ను గురువారం వైస్ ఛాన్సలర్ ఆచార్య సిహెచ్ సతీష్ కుమార్ ప్రారంభించారు. విద్యార్థులు, ప్రొఫెసర్లు ఉద్యోగులకు 24 గంటలు అందుబాటులో ఉండేలా ఐదుగురు వైద్యులను ఏర్పాటు చేశారు. పీడియాట్రీషియన్‌తో పాటు ఐదుగురు వైద్యులు ఏడుగురు శిక్షణ పొందిన నర్సింగ్ ఉద్యోగులు కూడా అత్యవసర వైద్య సేవలను అందించ నున్నారని వైస్ ఛాన్సలర్ సతీష్ కుమార్ పేర్కొన్నారు. ఇప్పటివరకు రెండు పడకల ఆసుపత్రిగా ఉన్న మెడికల్ సెంటర్‌ను ఎనిమిది పడకల ఆసుపత్రిగా విస్తరిం చినట్లు పేర్కొన్నారు. సాధ్యమైనంత మేరకు యూనివర్సిటీ ఆసు పత్రిలోనే అన్ని రకాల వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో ఉన్నామని వైద్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆర్.ప్రేమ్ కుమార్, స్టూడెంట్ అఫైర్స్ డైరెక్టర్ గురుప్రీత్సింగ్ పాల్గొన్నారు.

చట్టాన్ని పేదలకు అందేలా చూడాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - పొన్నూరు : పొన్నూరు పట్టణం లోని షరాఫ్ బజార్ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ దగ్గర పట్టణ న్యాయవాది జొన్నకూటి లక్ష్మీ కాంత్ నూతనంగా ఏర్పాటు చేసిన కార్యాలయాన్ని గురువారం ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదులు చట్టాన్ని పేదలందరికీ అందుబాటులో ఉండే విధంగా, వారికి సరైన న్యాయం జరిగే విధంగా చూడాలని కోరారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలోని పట్టణంలోని ప్రముఖ న్యాయవాదులు వట్టికూటి లీలా ప్రసాద్, మక్బుల్ బేగ్, జీవన్ రాయల్, షేక్ బాజీ సాహెబ్, తెలుగుదేశం పార్టీ నాయకులు ఫిరోజ్ ఖాన్, షేక్ బాజ్జి, మహమ్మద్ గౌస్, లక్ష్మణ, అలీషా, పొన్నూరు పట్టణ వైఎస్సీపీ నేతలు నన్నపనేని అంకినీడు చౌదరి, షేక్ షఫైతుల్లా, నాగరాజు, ఆకుల వెంకటేశ్వరరావు, మహమూద్ మాము తదితరులు పాల్గొన్నారు.

గంగాధర్‌కు నేషనల్ ఎక్సలెన్స్ అవార్డు

విశాలాంధ్ర - పొన్నూరు : జాతీయ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భారత భూషణ్ అవార్డుల్లో భాగంగా అంబేద్కర్ గ్లోబల్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఈ నెల 26న ఢిల్లీలో జరిగిన నేషనల్ ఎక్సలెన్స్ అవార్డు- 2025లో పొన్నూరు నిడుబ్రోలుకు చెందిన పీపుల్స్ ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సర్వీస్ సొసైటీ అధ్యక్షులు గుడవల్లి గంగాధర్‌కు నేషనల్ సోషల్ సర్వీస్ ఎక్సలెన్స్ అవార్డు అందజేశారు. సోషల్ సర్వీస్ కేంద్రమంత్రి రాందాస్ అత్వాలే చేతుల మీదుగా అవార్డును అందుకొన్నారు. ఈ విధంగా జాతీయ స్థాయిలో అ వార్డు అందుకోవటం తనకి ఎంతో సంతోషంగా ఉన్నదని మరింత సేవ చేసేందుకు ఇది దోహదపడుతుందని గంగాధర్ తెలిపారు. గుడవల్లి గంగాధర్‌కు పలువురు పట్టణ ప్రముఖులు అభినందనలు తెలిపారు.

విగ్రహ ప్రతిష్ట పూజలో ఎమ్మెల్యే దంపతులు

విశాలాంధ్ర - పెదకాకాని : మండల పరిధిలోని తక్కెళ్ళ పాడు గ్రామం లోని శ్రీ గంగా భ్రమ రాంబా సమేత శ్రీ చంద్రశేఖరస్వామి వారి దేవ స్థానంలో శ్రీ భ్రమరాంబా అమ్మవారి విగ్రహ పునః ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్, వారి ధర్మపత్ని ధూళిపాళ్ల జ్యోతిర్మయి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు వలివేటి మురళీ కృష్ణ, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

30న కాపునాడు స్వర్ణోత్సవ వేడుకలు

ఆహ్వాన ప్రతులను ఆవిష్కరించిన ఏపీ ఐడిసి చైర్మన్- దేగల ప్రభాకర్

విశాలాంధ్ర - గుంటూరు వైద్యం : కాపునాడు ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ' కాపునాడు స్వర్ణోత్సవ వేడుకలను' ఈనెల 30 ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు విజయవాడ గాంధీనగర్‌లోని జింఖానా గ్రౌండ్లో భారీ బహిరంగ సభ నిర్వహించబడుతుందని ఆంధ్ర ప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ (ఏపీ ఐడిసి) దేగల ప్రభాకర్, కాపునాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు యర్రగోపు నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి రాగం సదాశివ రావు పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం కాపునాడు స్వర్ణోత్సవ వేడుకలకు సంబంధించిన ఆహ్వాన ప్రతులను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాభై సంవత్సరాల క్రితం విజయవాడ నగరంలో దివంగత వంగవీటి మోహన రంగ, మిరియాల వెంకటరావుచే కాపునాడు స్థాపించినట్లు పేర్కొన్నారు. వారి తదనంతరం గాళ్ళ సుబ్రహ్మణ్యం సారధ్యంలో కాపునాడు దిగ్విజయంగా కొనసాగుతుందని అన్నారు. ఆహ్వాన ప్రతులను ఆవిష్కరించిన వారిలో కాపునాడు-3 అధ్యక్షులు బొందల పాటి వెంకటరావు, జిల్లా అధ్యక్షులు చెల్లుబోయిన శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు సోమరౌతు శ్రీనివాస రావు, కాపు నాయకులు చెన్నంశెట్టి చక్రపాణి, తోట కోటేశ్వరరావు, తోట అక్కి, మేకల బాబురావు, బొక్కి సం శివరాం, కాపు నాయకులు తదితరులు ఉన్నారు.

జీజీహెచ్ సూపరింటెండెంట్ రమణకు స్వచ్ఛంద సంస్థల అభినందనలు



విశాలాంధ్ర- గుంటూరు వైద్యం : డాక్టర్ రమణ యశస్వి గుంటూరు ప్రభుత్వ సమగ్ర (జీజీ హెచ్)ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా తన బాధ్యతలను పూర్తి స్థాయిలో అమలయ్యేలా అర్ధ రాత్రి మారువేషంలో వివిధ వార్డులలో ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తూ కొన్ని విభాగాలలో జరుగుతున్న అలసత్వాన్ని ప్రజల దృష్టికి తీసుకువెళ్లడంతో పాటు ఉద్యోగులు తమ బాధ్యతను సక్రమంగా నిర్వహించేలా ఆకస్మిక తనిఖీలు చేయటం ఎంతైనా అభినందనీయ మని వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కొని యాడారు. ఈ మేరకు గురువారం జిజిహెచ్ సూపరిం టెండెంట్ ఛాంబర్‌లో డాక్టర్ రమణ యశస్విని కలిసి అభినందిం చారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ డాక్టర్ రమణ మాట్లాడుతూ మారువేషంలో వివిధ విభాగాల్లో తాను నిర్వహించిన తనిఖీల్లో ఎక్కువ శాతం ఉద్యో గులు విధి నిర్వహణలో బాగానే పని చేస్తున్నట్లు పేర్కొన్నారు. మరి కొంతమంది విధి నిర్వహణలో అలసత్వం వహిస్తున్నారని, అటువంటి వారి వల్ల ప్రభుత్వ ఆసుపత్రికి చెడ్డ పేరు వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తాము చేస్తున్న ఉద్యోగా నికి.. తీసుకుంటున్న జీతానికి తగిన సేవలు చేయా ల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్న సత్యాన్ని గ్రహించినట్లయితే రోగులకు మరింత ప్రమా ణాలతో కూడిన వైద్య సేవలు అందించవచ్చని సూచించారు. ఆసుపత్రి పని దినాలలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సేవలం దించే వారికి ఆహ్వానం తప్పకుండా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. సూపరింటెండెంట్ డాక్టర్ రమణ ను అభినందించిన వారిలో ఆమ్ ఆద్మీ పార్టీ నాయ కులు రమణ్ బాబు, రేట్ పేయర్స్ అసోసియేషన్ నాయకులు వల్లూరి సదాశివరావు, ప్రజా ఆలోచన వేదిక అధ్యక్షులు మేడూరి రాజేంద్రప్రసాద్ ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలి

ఏఐసిసి అబ్జర్వర్ షిఖా మీల్ బలాలా

విశాలాంధ్ర - వినుకొండ : దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న "సంఘటన సృజన అభియాన్" కార్యక్రమం లో భాగంగా, పార్టీ బలోపేతం దిశగా పల్నాడు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వినుకొండలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి అబ్జర్వర్ మరియు రాజస్థాన్ ప్రస్తుత ఎమ్మెల్యే శ్రీమతి షిఖా మీల్ బలాలా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా షిఖా మీల్ బలాలా మాట్లాడుతూ. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చాలా రాజకీయ పార్టీలు బీజేపీకి ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా మద్దతు ఇస్తున్నాయి. అయితే దేశ అభివృద్ధి, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నిజంగా పని చేస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమే" అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులు అలెగ్జాండర్ సుధాకర్ మాట్లాడుతూ. "వినుకొండ నియోజకవర్గానికి డైనమిక్ యంగ్ లీడర్ బోయపాటి రామాంజనేయులుని పార్టీ ఇంచార్జ్‌గా నియమించడం కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మక నిర్ణయం. ఆయనకు పార్టీ పూర్తి సహకారం అందిస్తుందని అన్నారు. వినుకొండ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బోయపాటి రామాంజనేయులు మాట్లాడుతూ.. "2029 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వినుకొండలో గట్టి పోటీని ఇస్తుంది. పార్టీ బలోపేతానికి, ప్రజల సమస్యలు తెలుసుకుని, వాటిని పరిష్కరించేందుకు నిరంతరం ప్రజల మధ్య ఉంటానని వెల్లడించారు. ఈ సమావేశంలో ఏపీసీసీ పల్నాడు జిల్లా ఇంచార్జ్ కుర్షిదా బేగం, శివ నాగేశ్వరరావు, పల్నాడు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అలెగ్జాండర్ సుధాకర్, వినుకొండ కాంగ్రెస్ పార్టీ గౌరవాధ్యక్షులు బాలి రెడ్డి, వినుకొండ టౌన్ అధ్యక్షులు నాగూర్ భాషా, రాష్ట్రమైనారిటీ సెల్ సీనియర్ నాయకులు పఠాన్ కరీముల్లా ఖాన్, పల్నాడు జిల్లా అసంఘటిత కార్మిక సంఘం అధ్యక్షుడు పిడుగు విజయ్ కుమార్, వినుకొండ నియోజకవర్గ మహిళా అధ్యక్షులు గరికపాటి లక్ష్మి, టౌన్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, వినుకొండ ఎస్సీ సెల్ అధ్యక్షుడు సుధాకర్, రూరల్ మండల అధ్యక్షులు అడపాల శ్రీనివాసరావు, నూజెండ్ల మండల అధ్యక్షులు సూర్య, సీనియర్ నాయకులు దేవ సహాయం, ఈపూరు మండల అధ్యక్షుడు రవి, ఎస్టీ సెల్ అధ్యక్షుడు స్టీఫెన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మణికంఠ పాల్గొన్నారు.

ఆర్అండ్‌బి రోడ్డు నిర్మాణం వెంటనే పూర్తి చేయాలి

విశాలాంధ్ర - వినుకొండ : వినుకొండ నియోజకవర్గం, బొల్లాపల్లి మండలం గండి గనుముల, దుర్గి మధ్యలో ఉన్న ఆర్ అండ్ బి రోడ్డు నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ప్రజాసంఘాలు కలిశాయి. వినుకొండ నియోజకవర్గం, బొల్లాపల్లి మండలం, దుర్గి మండల కేంద్రం మధ్యలో ఉన్న ఆర్ అండ్ బి రోడ్ కి సంబంధించి రెండు వందల సంవత్సరాల నుండి ఈ రోడ్డు రాకపోకలు నడుస్తూ ఉన్నాయి. గత కొంతకాలం నుండి ఈ రోడ్డు మా భూమిలో ఉందని ఫారెస్ట్ అధికారులు రోడ్డు బాగు చేయకుండా అడ్డుకుంటున్నారు. దుర్గి వెళ్లాలి అంటే పలు ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారు. ఈ రోడ్డుమీద నడవలంటే నరకానికి వెళ్లినట్లుగా ఉందని వాహనదారులు, పాదాచారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ రోడ్డును బాగు చేసి, ప్రమాదాల నుండి నివారించి రైతులని, ప్రజలని, వాహనదారులని ఆదుకోవాలని నాయకులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి. కోట నాయక్, ఏపీ గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి శీను నాయక్, పిడియం రాష్ట్ర కమిటీ సభ్యులు వై వెంకటేశ్వరరావు, నాయకులు రాంబాబు నాయక్, అంజి నాయక్ పాల్గొన్నారు.

రాయితీపై బిందు సేద్య పరికరాలు

విశాలాంధ్ర - వినుకొండ : మండలంలోని చాట్రగడ్డపాడు గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి. వరలక్ష్మి పాల్గొని రైతులకు ప్రభుత్వం ద్వారా అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. నీటి వసతి ఉన్న ఉద్యానవన ఎస్ సి, ఎస్ టి రైతులకు 100% రాయితో బిందు సేద్య పరికరాలు, ఓ సి రైతులకు 70% రాయితీ బిందు సేద్య పరికరాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నంబూరు కృష్ణారెడ్డి, రైతు సోదరులు వీఏఏ మౌనిక, ఏయివో ఆరిఫ్ పాల్గొన్నారు.

ఐక్యూ 15 స్మార్ట్‌ఫోన్ విడుదల

విశాలాంధ్ర - గుంటూరు : అధిక పనితీరు గల స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ అయిన ఐక్యూ బుధవారంనాడు తన ప్రీమియం ఫ్లాగ్‌షిప్ స్మార్ట్‌ఫోన్ ఆఫ్ ది ఇయర్ - ఐక్యూ 15ను విడుదల చేసింది. అత్యున్నత స్థాయి హార్డ్‌వేర్ మరియు సాఫ్ట్‌వేర్ సామర్థ్యాలను కలిపి, ఐక్యూ 15 అనేది తమ స్మార్ట్‌ఫోన్ నుండి ఎక్కువ ఆశించే యువ నిపుణుల కోసం నిర్మించిన మల్టీ టాస్కింగ్ పవర్‌హౌస్ - అది పని ఉత్పాదకత, సామాజికీకరణ లేదా వినోదం కావచ్చు. భారతదేశంలో ఫ్లాగ్‌షిప్‌ల కోసం బార్‌ను పెంచుతూ, ఐక్యూ 15 పరిశ్రమలోని అత్యుత్తమ శామ్‌సంగ్ 2కే ఎం14 లీడ్ ఓఎల్‌ఈడీ డిస్‌ప్లేను కలిగి ఉంది. ఇది మొదటిసారిగా ఆండ్రాయిడ్ స్మార్ట్‌ఫోన్‌కు వస్తోంది. ఇది 2600 నిట్స్ (హెచ్‌బీఎం)తో భారతదేశంలోని అత్యంత ప్రకాశవంతమైన డిస్‌ప్లేను, ఏదైనా అంతర్గత లేదా బాహ్య వాతావరణంలో అల్ట్రా-వివిడ్ క్లారిటీ కోసం అసాధారణమైన 6000 నిట్స్ లోకల్ పీక్ బ్రైట్‌నెస్‌ను అందిస్తుంది. సాటిలేని వేగం, సామర్థ్యం కోసం భారత దేశపు అత్యంత వేగవంతమైన స్నాప్‌డ్రాగన్ 8 ఎలైట్ జెన్ 5 ప్రాసెసర్, ఐక్యూ యాజమాన్య సూపర్‌కంప్యూటింగ్ చిప్ క్యూ3 ద్వారా ఆధారితం. ఐక్యూ 15 ధర 12 జీబీ ం 256 జీబీ వేరియంట్‌కు రూ.72,999, 16 జీబీ ం 512 జీబీ వేరియంట్‌కు రూ.79,999. ప్రీమియం ఫ్లాగ్‌షిప్ రెండు సొగసైన రంగులు మాట్టే బ్లాక్ ఆల్ఫా ఎడిషన్, లెజెండ్ ఎడిషన్ టైమ్‌లెస్ వైట్‌లో లభిస్తాయి.

నియోజకవర్గాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి

మంగళగిరిలో మోడల్ లైబ్రరీ ప్రారంభోత్సవంలో మంత్రి లోకేష్

విశాలాంధ్ర - మంగళగిరి : అన్ని రంగాల్లో మంగళగిరి నియోజకవర్గాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ కృషిచేస్తున్నారు. మంగళగిరి పట్టణం శివాలయం వద్ద రూ.1.72 కోట్లతో ఆధునీకరించిన మోడల్ పబ్లిక్ లైబ్రరీని మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. 1986లో ముఖ్యమంత్రి హోదాలో స్వర్గీయ ఎన్టీఆర్, మాజీ మంత్రి స్వర్గీయ ఎంఎస్ఎస్ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో తెలుగు విజ్ఞాన సమాచార కేంద్రం పేరుతో మంగళగిరిలో లైబ్రరీకి శంకుస్థాపన చేశారు. నేడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారథ్యంలో మంత్రి నారా లోకేష్ చొరవతో లైబ్రరీని ఆధునీకరించారు. ఈ సందర్భంగా శిలాఫలకాన్ని మంత్రి ఆవిష్కరించారు. లైబ్రరీ ఆధునీకరణకు సీఎస్ఆర్ ఫండ్స్ కింద గుంటూరు డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్స్ రూ.90 లక్షలు, ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ రూ.42 లక్షలు, నోవో ఇన్సూరెన్స్ బ్రేకింగ్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.30 లక్షలు అందించారు. లైబ్రరీ ప్రారంభోత్సవం సందర్భంగా 1986లో స్వర్గీయ ఎన్టీఆర్ వేసిన శిలాఫలకం వద్ద మంత్రి నారా లోకేష్ సెల్ఫీ దిగారు. లైబ్రరీ మొత్తం కలియతిరిగి సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహన్ కృష్ణ, విద్యా సంక్షేమ మౌలిక సదుపాయాల కార్పొరేషన్ ఛైర్మన్ ఎస్.రాజశేఖర్, పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్ధయ్య, గుంటూరు పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జంగాల సాంబశివరావు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర- తాడేపల్లి : ఐటీ అండ్ ఎలక్ట్రానిక్స్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్ఫూర్తి తో తెలుగుదేశం పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు, మారుతి ఫౌండేషన్ చైర్మన్ జం గాల సాంబశివరావు(జేఎస్ఆర్) జన్మదినం సందర్భంగా తాడే పల్లి పట్టణ, రూరల్ పరిధిలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మొదటిగా ఉండవల్లి కరకట్ట చిగురు అనాథ ఆశ్రమంలో తెలుగు యువత గుంటూరు పార్లమెంటు ఉపాధ్యక్షులు జంగాల వెంకటేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి చిన్నారులకు అల్పా హారం అందజేశారు. అలాగే ఉండవల్లి లింగంశెట్టి అసోసియేట్స్ కన్సల్టెన్సీ ఆఫీసు ఎదుట లింగంశెట్టి కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి 80 మంది పారిశుద్ధ్య, రిక్షా, ముఠా కార్మికులకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఆత్మకూరులోని పీజీఎం చిల్డ్రన్స్ హోమ్‌లో కేక్ కట్ చేసి వాషింగ్ మిషన్, 25 స్కూల్ బ్యాగులు అందజేశారు. కొండ పావులూరు గార్డెన్‌లో పది మంది పేద విద్యార్థులకు రూ.5 వేలు చొప్పున రూ.50 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. గుండిమెడ గ్రామ తెలుగు యువ త నాయకులు గుడిసె సాంబశివరావు ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్, స్టేషనరీ, పండ్లు, స్వీట్స్ అందజేశారు. ఈ కార్యక్ర మంలో టీడీపీ తాడేపల్లి మండల మాజీ అధ్యక్షులు కొమ్మారెడ్డి కిరణ్, జనసేన పార్టీ తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరరావు, టీడీపీ తాడేపల్లి మండల అధ్యక్షులు దాసరి కృష్ణ, తెలుగు రైతు గుంటూరు పార్లమెంట్ అధ్యక్షులు కళ్ళం రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాసరావు, కొల్లి సురేష్, రంగారావు, స్టాలిన్, శెట్టి కేశవరావు, బుల్లిబాబు, దొప్పలపూడి జ్యోతి బస్, నరేంద్ర, గాదె శ్రీను, పుల్లెపు భాస్కర్‌రావు, జొన్నకూట ప్రసాద్, లాం నరేష్, సంకూరి ప్రశాంత్, యర్రంశెట్టి రాము, రాంబాబు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

నాక్లయింట్ అయిన గుంటూరు సిటీ, విద్యానగర్ 1/3 గ్రాండియర్ అపార్ట్‌మెంట్, ఫ్లాట్ నెం.201 కాపురస్తుడు శ్యామల ఆదినారాయణ రెడ్డిగారి కుమారుడు కిషోర్ రెడ్డిగారి సూచనల మేరకు యావన్మందికీ తెలియజేయునది ఏమనగా. దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని నాక్లయింటు ది.28-07-2023న విక్రయ దస్తావేజు నెం.5470/2023 కొరిటెపాడు యస్.ఆర్.ఓ ద్వారా మలిశెట్టి సతీష్ గారి తరపున జి.పి.ఏ. ఏజెంట్ అయిన మలిశెట్టి లక్ష్మీనారాయణ,S/o.నారాయణగారి వద్ద నుండి క్రయం పొంది సర్వ హక్కులతో అనుభవించుచున్నారు.అట్టి ఆస్తికి చెందిన ఒరిజినల్ లింకు విక్రయ దస్తావేజు నెం.7542/1991 మరికొన్ని డాక్యుమెంట్లను తీసుకొని నా క్లయింటు తన ఇంటివద్ద నుండి గుంటూరు అరండల్‌పేట రైల్వేస్టేషన్ వద్దకు వెళుచున్నపుడు సదరు ఒరిజినల్ లింకు డాక్యుమెంటు పోయినదని ఎంత వెతికిననూ దొరకలేదని, దొరికినవారు తెచ్చి ఇవ్వవలసినదిగా కోరుచున్నాము. కావున ఎవరికైనా దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఏవిధమైన అభ్యంతరములు, తనఖాలు, కోర్టు జప్తులు, సెక్యూరిటీలు వగైరా ఉన్నయెడల ఈ ప్రకటన తేది నుండి 10 రోజులలోగా నాకు గాని, నాక్లయింటుకు గాని వ్రాతపూర్వకంగా లేదా చరవాణి ద్వారా తెలియ జేయగలరు. గడువులోగా ఎట్టి క్లయిములు రానియెడల షెడ్యూలు ఆస్తి నిష్పేచి ఆస్తిగా భావించబడునని తదుపరి వచ్చు ఎట్టి క్లయిములు షెడ్యూలు ఆస్తినిగాని, నాక్లయింటు హక్కులను గాని బైండుచేయజాలవు.

షెడ్యూలు:గుంటూరు డి॥,కొరిటెపాడు సబ్ డి॥,యీలాకా గోరంట్ల గ్రామ పంచాయితీ ఏరియా ప్రస్తుతం గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలోచేరిన కొరిటెపాడు గ్రామ డి.నెం.74 రు. య.5-02 సెంట్లున్నూ,డి.నెం.75రు,య.2-10 సెంట్లున్నూ,డి.నెం.105రు.య.3-04సెంట్లున్నూ,వెరశి మూడు నెంబర్లు భూమి మీద ఏకఖండము బాపతు మింజుమలె య.3-17 సెంట్ల భూమిలో ప్లాను దాఖలా నెం. 43, 44ర్లు ప్లాట్లు, చ.గ.422లు ఖాళీ నివేశనస్థలమునకు **హద్దులు:తూర్పు:** అ.33లు వెడల్పుగల రోడ్డుహద్దు,0.76,**దక్షిణం:**నెం.42రు ప్లాటు స్థలము హద్దు,అ.50, **పడమర:**నెం.38-39ర్లు ప్లాట్ల స్థలము హద్దు,అ.76లు, **ఉత్తరం:**జాలాది వీరయ్య చౌదరి గారి నెం.45రు ప్లాటు స్థలము హద్దు,అ.50లు.

వాకా ఇందిరాప్రియ నాగ దర్శిని, అడ్వకేట్,
జె.కె.సి. కాలేజ్ రోడ్డు, గుంటూరు, సెల్.8074094461.

'రైతన్న మీకోసం' వారోత్సవాలను విజయవంతం చేద్దాం

విశాలాంధ్ర - ఫిరంగిపురం : మండలంలో రైతన్న మీకోసం వారో త్సవ కార్యక్రమాలను విజయవంతం చేద్దామని తహశీల్దార్ జె.ప్రసాద రావు, వ్యవసాయ అధికారి వాసంతి రైతులకు పిలుపునిచ్చారు. రైతన్న మీకోసం వారోత్సవాల్లో భాగంగా గురువారం గుండాలపాడు గ్రామంలో అధికారులు 'రైతన్న మీ కోసం' కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులకు లబ్ధి చేకూర్చేందుకే ప్రభుత్వం ఈ నెల 24వ తేదీ నుంచి 30వ తేదీ వరకు అన్ని గ్రామాల్లో రైతన్న మీ కోసం కార్యక్రమాలు జరుగుతాయని ,ప్రతి గ్రామంలో వ్యవసాయంతో పాటు ఉద్యాన ఇతర పంటలపై ప్రభుత్వం కల్పించే నీటి భద్రత, డిమాండ్, ఆధారిత పంటలు, అగ్రిటెక్ అనగా సాంకేతిక పరిజ్ఞానంతో పంటలు పండించడం, ఫుడ్ ప్రాసెసింగ్ అనగా రైతులు పండించిన పంటలకు అధిక ధరలకు ప్రాసెస్ చేసి అమ్మడం వంటి ప్రభు త్వం నుంచి మద్దతు అంశాలపై రైతులకు తెలియజేశారు. రైతులకి అన్న దాత సుఖీభవ కింద కేంద్ర ప్రభుత్వం రూ.6 వేలు, రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.14 వేలు రైతులకు అందిస్తుందని అవగాహన కల్పించారు. పత్తి రైతులు కూడా రైతు సేవా కేం ద్రాల ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని అమ్ముకున్నట్లు యితే మద్దతు ధర రూ.8110లు పొందవచ్చని, అదే విధంగా 90 శాతం సబ్సిడీపైన డ్రిప్, స్ప్రిన్లర్ల పరికరాలు అందజేస్తారని అన్నారు. ఈ కార్యక్ర మంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మండవ నరసింహా రావు, జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి, పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి కోటే శ్వరరావు, టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ కృష్ణమూర్తి, సర్పంచ్ దాసయ్య పాల్గొన్నారు.

టెన్నిస్ క్రీడాకారుడికి రాకెట్‌ను బహుకరించిన ఎస్పీ

విశాలాంధ్ర - గుంటూరు కలెక్టరేట్ : టెన్నిస్ క్రీడలో ప్రతిభ కనబరుస్తున్న ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ కుమారుడికి ప్రోత్సాహకంగా రూ.20 వేలు టెన్నిస్ బ్యాట్‌ను గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ గురువారం బహుమతిగా అందించారు. జిల్లా పోలీస్ శాఖలోని ఏఆర్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహి స్తున్న షేక్ మొహిద్దీన్ భాషా కుమా రుడు షేక్ అఫ్సార్ అహ్మద్ సాఫ్ట్ టెన్నిస్ క్రీడలో అసాధారణ ప్రతిభను ప్రదర్శిస్తున్నాడు. తాజాగా శ్రీకాకుళం లో నిర్వహించిన అండర్-17 విభాగ టోర్నమెంట్‌లో ప్రథమ స్థానం సాధించి, మధ్య ప్రదేశ్‌లో జరగబోయే జాతీయ స్థాయి టెన్నిస్ చాంపియ న్‌షిప్‌కు ఎంపిక య్యాడు. ఈ సంద ర్భంగా విజయం సాధించిన యువ క్రీడాకారుడు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్‌ను మర్యాద పూర్వకంగా కలుసుకుని తన విజ యాన్ని తెలియజేశాడు. ఎస్పీ అతన్ని అభినందిస్తూ, పోలీస్ కుటుంబానికి చెందిన విద్యార్థి జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనడం గర్వకారణమంటూ అతన్ని మరింత ప్రోత్సహించేందుకు రూ.20 వేలు విలువైన టెన్నిస్ బ్యాట్‌ను బహుమతిగా అందజేశారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి, తల్లిదండ్రులకు, గుంటూరు జిల్లాకు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి కీర్తి తీసుకురావాలని ఎస్పీ ఆకాంక్షించారు.

పీజీ పరీక్షల షెడ్యూల్‌లో మార్పులు

విశాలాంధ్ర - మంగళగిరి : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పరీక్షల విభాగం ఆధ్వర్యంలో జరగనున్న పీజీ పరీక్షల షెడ్యూల్లో మార్పులు చేపట్టినట్లు పరీక్షల నిర్వహణ అధికారి శివప్రసాదరావు తెలిపారు. ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం పరీక్ష ఫీజు చెల్లించాలని సూచించారు. అన్ని పరీక్ష పేపర్లకు ఫీజు రూ.980లు చొప్పున డిసెంబర్ 1వ తేదీ లోగా చెల్లించాలన్నారు. పరీక్షలు డిసెంబర్ 8వ తేదీ నుంచి ప్రారంభమవుతాయని ప్రకటించిన నోటిఫికేషన్ రద్దయిందన్నారు. రాష్ట్ర ఉన్నత విద్యా మండలి సూచన మేరకు పీజీ పరీక్షలు జరిగే తేదీలను త్వరలో ప్రకటిస్తామని అన్నారు.

CHANGE OF NAME

I, **KATTA SRI ANUSHA** (Old Name), W/o. **GUNTUPALLI RAVI SANKAR**, Resident of Flat No: 2, The Green Empire apartment, Nava Bharath Nagar 4th Line, Guntur, Guntur District, Andhra Pradesh - 522007. I have changed my name as **SREE ANUSHA KATTA** (New Name) W/o. **GUNTUPALLI RAVI SANKAR**. Hereafter my name is known as **SREE ANUSHA KATTA** (New Name) W/o. **GUNTUPALLI RAVI SANKAR**.

CHANGE OF NAME

I, **SHAIK SARTAJUNNISA** (Old Name), W/o. **SHAIK NISAR AHAMED**, Resident of Door No:18-27-17, Pakeer Street, Sangadigunta, Guntur, Guntur District, Andhra Pradesh - 522003. I have changed my name as **SARTAJUNNISA** (New Name) W/o. **SHAIK NISAR AHAMED**. Hereafter my name is known as **SARTAJUNNISA** (New Name) W/o. **SHAIK NISAR AHAMED**.

బహిరంగ ప్రకటన

నా క్లయింట్ అయిన గుంటూరుసిటీ, ఆర్.టి.సి. కాలనీ, డోర్.నెం.15-13-17 కాపురస్తులు శేగు వెంకటేశ్వరరావు గారి కుమారుడు శ్రీనివాసరావు వారి సంజాయిషీ పొంది యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, నాక్లయింటుకు చెందిన ఆస్తి అనగా గుంటూరు డి॥, పెదకాకాని సబ్.డి॥, వెనిగండ్ల గ్రామ డి.నెం.89/2లో య.1-38 శెంట్ల భూమిలో వేయబడిన ప్లాట్లలో ఫ్లాట్ నెం.11 బాపతు చ.గ.266లు స్థలములో దక్షిణపు దరి చ.గ.133లు ఖాళీ నివేశన స్థలమునకు చెందిన ఒరిజినల్ లింకు విక్రయ దస్తావేజు నెం.4541/2011 యస్.ఆర్.ఓ. పెదకాకాని గల దస్తావేజును జిరాక్స్ కొరకు ఆర్.టి.సి.కాలనీ మెయిన్ రోడ్డుకు ది.23-11-2025న తీసుకొని వెళ్ళుచుండగా మార్గ మధ్యములో పోయినది. కావున సదరు దస్తావేజు విషయమై ఎంత వెతికిననూ మరియు విచారించిననూ దొరికియుండలేదు. కావున సదరు లింకు దస్తావేజు ఎవరికైనా దొరికినయెడల పై అడ్రస్ నందు అందజేయగలరు. అట్లుగాక సదరు లింకు దస్తావేజును ఎవరైనా దుర్వినియోగ పరచిన యెడల నా క్లయింటు తీసుకొను చట్టపరమైన సివిల్ & క్రిమినల్ చర్యలకు బాధ్యులుకాగలరు.

బి. బాలాజి చక్రవర్తి, అడ్వకేట్,
ఆర్.టి.సి. కాలనీ, గుంటూరు, సెల్.9848075972

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి నూతన కార్యవర్గం ముందుకెళ్లాలి

ఏపీ ఎన్‌జీజీఓ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరావు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఇటీవల నూతనంగా ఎన్నికైన ఏపీ ఎన్జీజీఓ అసోసియేషన్ గుంటూరు సిటీ యూనిట్ కార్యవర్గ సమావేశం స్థానిక ఎన్.జీ.ఓ హోం లో అసోసియేషన్ సిటీ అధ్యక్షులు ఎస్.పి.ఎస్ సూరి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం నందు తొలుత 20 ఈసీ సభ్యుల కో-ఆప్షన్ ఎన్నిక జరిగింది. అనంతరం కార్యదర్శి సిహెచ్ కళ్యాణ్ కుమార్ ప్రవేశపెట్టిన ఎజెండా తీర్మానాలపై చర్చ నిర్వహించారు. ప్రధానంగా గ్రామ, వార్డు సచివాలయాల ఏఎన్ఎంలకు కేవలం వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించిన విధు లను మాత్రమే అప్పచెప్పే విధంగా జిల్లా, రాష్ట్ర సంఘ నాయకత్వాల ద్వారా గ్రామ వార్డు సచివాలయాల శాఖ నుండి ఉత్తర్వులు ఇప్పించే విధంగా ముందుకెళ్లాలని తీర్మానించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఏపీ ఎన్జీజీఓ గుంటూరు జిల్లా అధ్యక్షులు ఘంటసాల శ్రీని వాసరావు, కార్యదర్శి ఆరాధ్యుల శ్యాం సుందర్ శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ నాగూర్ షరీఫ్‌లు నూతన అధ్యక్ష, కార్యదర్శులను సన్మానించారు. ఘంటసాల శ్రీనివాసరావు నూతన కార్యవర్గ సభ్యులం దరికీ అభినందనలు తెలిపి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి.. హక్కుల సాధనకై పోరాటపటిమతో ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశం నందు జిల్లా కార్యవర్గ సభ్యులు, పలువురు ఉద్యోగులు హాజరై నూతన కార్యవర్గ సభ్యులను అభినందించారు.

ఎంపీ లావుకు దళిత, బీసీ వర్గాల సమస్యల మొర

విశాలాంధ్ర- దుర్గి : మండల పరిధిలోని అడిగొప్పల గ్రామానికి చెందిన ఎస్సీ(మాదిగ),బీసీ సామాజిక వర్గాల వారు తమ సమస్యలు పై నర్స రావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవ రాయలు వద్ద మొరపెట్టుకున్నారు. గ్రామ రెవిన్యూలో చేరిన సర్వే నెం. 1568/1,1568/2, 1568/3, 1595/2లో సుమారు 200 ఎకరాల అస్సైన్డ్ భూము లను 4వ విడత భూపంపిణీ కార్యక్రమం ద్వారా 2008వ సంవత్సరములో సుమారు 100 మంది పేద ప్రజలకు భూములు పంచి అసైన్డ్ చేసి పట్టా దారు పాసుపుస్తకాలు మంజూరు చేశారని, అప్పటి నుంచి మేము భూములు సాగు చేసుకుంటూ జీవనం గడుపుతున్నామని,ప్రస్తుతం వేరే ప్రాంతానికి చెందిన మాచవరపు నరసింహారావు అనే వ్యక్తి కొంత భూమి ని విక్రయించి తదుపరి సాగులో లేని మరికొంత భూమిని తహశీల్దార్ కార్యాలయం అధికారులను డబ్బులకు ప్రలోభ పెట్టి మా భూములని ఆన్లైన్లో తొలగించి అతని పేరున సుమారు 26 ఎకరాలు

ఆన్లైన్లో విక్రయించుకొనుటకు తీవ్ర ప్రయత్నాలు చేయుచున్నాడని బాధితులు ఎంపి లావు శ్రీకృష్ణదేవ రాయలు దృష్టికి తీసుకువచ్చారు. గురువారం మాచర్ల లో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని దుర్గి మీదుగా నర్సరావుపేట వెళ్ళుచున్న సమాచారం అందుకున్న బాధితులు ఎంపి కారును తహశీల్దార్ కార్యాలయం ముందు రోడ్డు మీద ఆపి తమ సమ స్యను తెలియజేసి ఆయనకు అర్జీ అందజేశారు. వెం టనే స్పందించిన ఎంపి అర్జీపై సంతకం చేసి గుర జాల ఆర్డీఓను సంప్రదించాలని బాధితులకు సూచిం చారు. అదేవిధంగా 2019లో దుర్గి గ్రామ పంచా యతీ ఎస్సీ(మహిళ) కేటాయించారు. అప్పట్లో పోటీ లేకుండా సర్పంచ్ గా చాట్ల శాంత మరో ముగ్గురు పదవీ చేపట్టే విధంగా పెద్దలు నిర్ణయించారు. దీనిలో భాగంగా రేవల్లి ఎల్లయ్య పదవీ చేపట్టే లోపు 2024లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి ప్రభు త్వం అధికారంలోకి వచ్చింది. దీంతో సర్పంచ్ పదవి చేపట్ట వలసిన ఎల్లయ్య గ్రామ కూటమి నాయకులతో కలిసి నర్సరావుపేట అప్పటి, ప్రస్తుతం ఎంపి లావు శ్రీకృష్ణ దేవరాయలు వద్దకు వెళ్ళి తమ సమస్యను దృష్టికి తీసుకువచ్చారు.ఎల్లయ్య సమస్యను విన్న ఆయన అందరినీ కలుపుకుని పదవీ లో కొనసాగుమని చెప్పడంతో ఎల్లయ్య అప్పటి నుంచి గ్రామ పంచాయతీలో శానిటేషన్, డ్రింకింగ్ వాటర్, వీధి లైట్లకు సంబంధించిన పనులను పూర్తి చేశానని, పంచాయతీలో డబ్బులు ఉన్నా కొంతమంది వ్యతిరే కుల వల్ల అధికారులు డబ్బులు మార్చి ఇవ్వడం లేదని ఎంపీ దృష్టికి తెచ్చారు.

ప్రైవేట్ స్కూల్ బస్సుల తనిఖీ

విశాలాంధ్ర – దాచేపల్లి : గురజాల, దాచేపల్లి మండలాల్లోని ప్రైవేట్ స్కూల్ బస్సులను గురువారం సంబంధిత శాఖల అధికారులు తనిఖీ చేశారు. నడికుడి వ్యవసాయ మార్కెట్ యార్డు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో 65 బస్సులకు సంబంధించిన ఫిట్ నెస్ పత్రాలను పరిశీలించారు. వారిలో రవాణా, పోలీసు శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రజాప్రతినిధుల సహకారం అవసరం

విశాలాంధ్ర – మాచవరం: గ్రామాల అభివృద్ధికి ప్రజాప్రతినిధుల సహకారం ఎంతైనా అవసరమని ఎంపీడీవో విష్ణు చిరంజీవి అన్నారు . గురువారం మాచవరం ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా ఇటీవల మృతి చెం దిన ఎంపీపీ దారం అంబులమ్మకు ఆత్మ శాంతించాలని అధికారులు, సభ్యులు ఒక నిమిషం మౌనం పాటించారు. అనంతరం ఇంచార్జ్ ఎంపీపీ చల్లగుండ్ల లక్ష్మయ్య అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించారు. మాచవరంలో కోతుల బెడద ఎక్కువగా ఉందని దీనిపై పంచాయతీ అధి కారులు స్పందించాలని ఎంపీటీసీ గురవయ్య సూచించారు. అలాగే ఉపాధి హామీ పథకంలోని ఫీల్డ్ అసిస్టెంట్లు తమ విధులను సక్రమంగా నిర్వహించాలని ఎంపీడీవో సూచించారు. తహసిల్దార్ నాగమల్లేశ్వ రరావు మాట్లాడుతూ రెవిన్యూ లో వస్తున్న ప్రతి ఒక్క సమస్యను వెంటనే పరిష్కరిస్తున్నామన్నారు. ఆయా గ్రామాల్లో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ విడుదల చేసిన పంచాయతీల ప్రత్యేక నిధులపై సమావేశంలో చర్చించారు. గ్రామాల వారీగా అభివృద్ధి పరిచేందుకు అధికారులు కూడా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు సర్పంచులు పలు ప్రభుత్వ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి రూ. 6 కోట్లు మంజూరు

విశాలాంధ్ర – అమరావతి: పెద్దకూర పాడు నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా అమరావతి మండల పరిధిలో వైకుంఠపురం నుండి అమరావతి వరకు రోడ్డు నిర్మాణం కోసం రూ. 6 కోట్లు కూటమి ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించినట్లు పెద్దకూర పాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తెలిపారు ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రముఖ యాత్రస్థలంగా విరాజల్లుతూ ఉన్న అమరావతి నుండి దగ్గరలో ఉన్న రాజధానికి రహదారి నిర్మాణం ప్రజలకు ఎంత గానో దోహదపడుతుందని అన్నారు. రానున్న రోజుల్లో ధరణికోట, లింగాపురం వివిధ గ్రామాల మీదగా ఔటర్ రింగ్ రోడ్డు రూపకల్పన చేయ నున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు పూర్తిచేసేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

జిల్లా స్థాయిలో పట్టణ బాహుపదం పోటీలు

విశాలాంధ్ర - ఈపూరు : మండల కేంద్ర మైన ఈపూరు ఏపీ మోడల్ స్కూల్లో విద్యాశాఖ ఆధ్వ ర్యంలో నవంబర్ 29, 30 తేదీల్లో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి పట్టణ బాహు పదం పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. రెండు రోజుల పాటు జరిగే ఈ పోటీల్లో మొత్తం 20 మంది విద్యార్థులు తమ ప్రతిభను ప్రద ర్శించనున్నారు. వ్రాతప్రతులు, చిత్రలేఖనం, శాస్త్ర సాంకేతిక అంశాలు తదితర విభాగాల్లో ప్రతిభను కనబరిచారు. కార్యక్రమానికి హాజరైన ఎంఈవో ఏ. రాములు మాట్లా డుతూ విద్యార్థుల్లో సృజనాత్మకత, శాస్త్రీ య దృక్పథం పెంపొందించేందుకు ఈ పోటీలు ఎంతో దోహ దం చేస్తా యన్నారు.. పోటీల నిర్వహణలో ఉపాధ్యాయులు, స్కూల్ స్టాఫ్ కీలక పాత్ర పోషించగా, పాల్గొన్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు



విశాలాంధ్ర – గుర జాల : రోడ్డు ప్రమాదాలు నివారించడమే తమ లక్ష్య మని గురజాల టౌన్ సిఐ భాస్కర్ రావు అన్నారు. గురువారం సబ్ డివిజన్ పరిధిలోని రోడ్డు ప్రమా దాలు ఎక్కువగా జరిగే బ్లాక్ స్పాట్లను సిఐ భాస్కర్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సందర్శించి తీసుకోవాల్సిన చర్య లపై సమీక్షించారు. ముఖ్యం గా బ్లాక్ స్పాట్ల వద్ద ప్రమాదాలు నివా రించేందుకు రంబుల్ స్ట్రిప్స్, స్పీడ్ బ్రేకర్లు వంటివి ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హైవే అథారిటీ అధికారులు పాల్గొన్నారు.

డా.పెమ్మరాజు దుర్గా కామేశ్వరరావుకు సేవా జ్యోతి పురస్కారం

విశాలాంధ్ర – తెనాలి : పల్లెల్లో అక్షర జ్యోతిని వెలిగించిన ఆధునిక రుషి డాక్టర్ పెమ్మరాజు దుర్గా కామేశ్వరరావు అని భారత దేశ మాజీ ఉపప్రధాని ముప్ప వరపు వెంకయ్యనాయుడు పేర్కొ న్నారు. తెనాలి ప్రచురణలు, రోటరీక్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం సంయుక్త ఆధ్వర్యంలో తెనాలి, కొత్తపేటలోని శ్రీరామకృష్ణ కవి కళాక్షేత్రంలో సేవా జ్యోతి పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమంలో గురువారం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ అధ్య క్షత వహిం చారు. మాజీ ఉపప్రధాని ముప్పవరపు వెంకయ్యనాయుడు డాక్టర్ పెమ్మ రాజు దుర్గా కామేశ్వరరావుకు సేవా జ్యోతి పురస్కారాన్ని ప్రదానం చేశారు. మాజీ ఉపప్రధాని ముప్పవరపు వెంకయ్యనాయుడు మాట్లాడుతూ అమెరికాలో ఉన్నత ఉద్యోగంలో ఉన్నప్పటికి నల్లజాతీయులపై జరుగుతున్న వివక్షపై పోరాటాలు డాక్టర్ పిడికె రావు చేశారని గుర్తు చేశారు. మాతృదేశంపై మమకారంతో ఆయన శ్రీకాకు ళం జిల్లా వచ్చి శోధన సంస్థను స్థాపించి దాని ద్వారా చీపురుపల్లి, గరివిడి గ్రామాల అభివృద్ధికి కృషి చేశారని చెప్పారు.పురస్కార గ్రహీత డాక్టర్ పెమ్మరాజు దుర్గా కామేశ్వరరావు మాట్లాడుతూ 46 సంవత్సరాల నుండి తన మనస్సుకు నచ్చిన విధంగా ప్రజలకు సేవ చేస్తున్నానని తెలిపారు. తనపై 20 కేసులు పెట్టిన భయపడలేదని, అందరూ ప్రశ్నించే తత్వాన్ని నేర్చుకోవాలన్నారు. సమాజంలో జరిగే అక్రమాలను ప్రశ్నిస్తే పోలీసు కేసులు పెడుతున్నారని, ఇది మంచి పద్ధతికాదన్నారు. సమాజంలో మార్పు రావాలని యువత గళం విప్పాలని సూచించారు. డాక్టర్ పిడికె రావు జీవిత విశే షాలు తెలియజేసే డాక్యుమెంటరీని ప్రదర్శించారు. ఆయన పరిచయ సంచికను అతి థులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది కె. ఇంద్రనీల్‌బాబు, తెనాలి డబుల్ హార్స్ గ్రూప్ అధినేత మునగాల మోహన్ శ్యాం ప్రసాద్, కుమార్ పంప్స్ అధినేత కొత్త సుబ్రహ్మ ణ్యం, రోటరి క్లబ్ ఆఫ్ వైకుంఠపురం అధ్యక్షులు వెంకటేశ్వరరావు, తెనాలి ప్రచు రణల నిర్వాహకులు చిలువూరి సురేష్, పెద్ద సంఖ్యలో టిడిపి, బిజెపి నాయకులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

జెండర్ మీటింగ్ ర్యాలీ

విశాలాంధ్ర - మాచవరం: మండలంలో లింగ వివక్షత పై జెండర్ (కుటుంబ న్యాయ సలహా కేంద్రం)ఆఫీస్ వద్ద మీటింగ్ ఏర్పాటు చేశారు. జెండర్ ప్రతిజ్ఞ, జండర్ ర్యాలీ చేయడం జరి గింది. ఈ కార్యక్రమానికి జిల్లా సమైక్య ప్రెసిడెంట్ కే.రజిని కుమారి , ఏపిఎం.కే బాలస్వామి, పోలీస్‌సిబ్బంది, సీసీలు కే నాగరాజు, ఎస్ కే. యం సుభాని, ఎల్ సి చం ద్రయ్య వివోఏలు పాల్గొన్నారు.

అనాథ పిల్లలకు ఆధా(ర్)రమిచ్చిన యరపతినేని నిఖిల్

విశాలాంధ్ర – పిడుగురాళ్ల : అందరికి ఆధార్ కార్డు అందాలని ప్రభుత్వ లక్ష్యం.. కానీ ఆధార్ నమోదుకు జనన ధ్రువీకరణ పత్రాలు లేక అనాథ పిల్లలకు ఎదురైన ఇబ్బందిపై ఎమ్మెల్యే యర పతినేని తనయుడు నిఖిల్ స్పందించారు. తక్షణమే తహసిల్దార్ మధుబాబుతో చర్చించిన నిఖిల్ పిల్లలకు జనన ధ్రువీకరణ పత్రాలను సిద్ధం చేయించి అనాథ పిల్లల ఆధార నమోదుకు అవసరమైన ఏర్పాటు చేశారు. పట్టణంలోని లెనిన్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధార్ నమోదు కేంద్రం వద్దకు తల్లిదండ్రులు లేని 25 మంది నిరుపేద విద్యార్థులు వచ్చారు, ఆధార్ కావాలి అంటే బర్త్ సర్టిఫికెట్ ఉండాలని, కానీ బర్త్ సర్టిఫికెట్ పొంది ఆధార్ తీసు కోవాలంటే అంటే ఒక్కొక్కరికి ఎంతో వ్యయ ప్రయాసలకు గురు ఇవ్వాల్సిన పరిస్థితి ఉంది. అయితే ఈ సమస్యపై పట్టణ తెదేపా అధ్యక్షులు పిల్లి చెన్నా రావు, మైనార్టీ నాయకులు మస్తాన్ వలి, యరపతినేని నిఖిల్ దృష్టికి తీసుకె ళ్లారు. వెంటనే ఎమ్మార్వో మధుబాబును లెనిన్ నగర్ ఆధార్ నమోదు కేంద్రం వద్దకు పంపి 25 మంది నిరుపేద విద్యార్థులకు బర్త్ సర్టిఫికెట్ లు అక్కడి కక్కడే ఉచితంగా అందించి ఆధార్ నమోదుకు అవకాశం కల్పించారు. నెలలు పట్టే సమస్యను తక్షణమే పరిష్కరించిన యరపతినేని నిఖిల్ కు పార్టీ నాయ కులు ఆదినారాయణ, ఉపాధ్యాయులు, పిల్లలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

केनरा बैंक Canara Bank — సిండికేట్ Syndicate

టోలిచౌకి I బ్రాంచ్ (3459)
హెచ్.నం.: 9-4-76/2, సలీం మసూద్ కాంప్లెక్స్
భక్తావర్‌గూడ, హైదరాబాద్ 500008

డిమాండ్ నోటీసు

Ref:3459/SARFAESI/160001982321/2025 Date: 24-11-2025

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన (3)తో చదివే సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 సెక్షన్ 13 (2) కింద నోటీసు.

బ్యాంకు నుండి పొందిన రుణ సదుపాయానికి సంబంధించిన అసలు మరియు వడ్డీని తిరిగి చెల్లించడంలో ఈ క్రింది రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు విఫలమయ్యారని మరియు ఈ రుణాలను నిరర్థక ఆస్తులు (ఎన్‌పీఏ)గా వర్గీకరించారని ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 సెక్షన్ 13 (2) కింద చివరిగా తెలిసిన వారి చిరునామాలకు ఈ నోటీసులు జారీ చేయబడ్డాయి మరియు ఈ బహిరంగ ప్రకటన ద్వారా వారికి తెలియజేయడమైనది.

రుణగ్రహీతలు/జీపీఏ హోల్డర్ పేరు/ ఎన్‌పీఏ తేదీ	హామీగా పెట్టిన ఆస్తులు స్థిర ఆస్తులు	బకాయి మొత్తం
రుణగ్రహీత: శ్రీ. పెందుర్తి సాయి స్వరూప అలియాస్ బోడేపూడి సాయిస్వరూప భర్త రూపకిషన్ బోడేపూడి, హెచ్.నెం.3-72/1, 5వ వార్డు, చింతలపూడి మెయిన్ రోడ్, పొన్నూరు మండలం, చింతలపూడి, గుంటూరు-522124, ఆంధ్రప్రదేశ్. **జీపీఏ హోల్డర్: శ్రీ.పెందుర్తి విజయ్ సాయి తండ్రి పి.శివ రామ ప్రసాద్,** హెచ్.నం: 3-72/1, 5వ వార్డు, చింతలపూడి మెయిన్ రోడ్డు, పొన్నూరు మండలం, చింతలపూడి, గుంటూరు-522124, ఆంధ్రప్రదేశ్. ఎన్‌పీఏ తేదీ: **21.11.2025**	ప్రతిపాదిత జీపీఏ టైటిల్ హోల్డర్ పేరు: **శ్రీ పెందుర్తి విజయ్ సాయి తండ్రి శివరామప్రసాద్** రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండలం, షాద్ నగర్ మున్సిపాలిటీ, లింగారెడ్డి గూడ,చటాన్‌పల్లి గ్రామం, మూన్‌లైట్ సిటీ సెక్టార్-ఇ పేరుతో సర్వే నం.184/పి & 185/పిలో 413.33 చదరపు గజాలు లేదా 345.68 చదరపు మీటర్లకు సమానమైన కొలత, ప్లాట్ నం.35/ఇ/పి & 36/ఇపై గల జి+1 పై అంతస్తు నివాసిత ఇల్లు మొత్తంగా. **ప్లాట్ నం.35/ఇ/పి హద్దులు:** ఉత్తరం: 33'-0" వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నం.38/ఇ, తూర్పు: రెమ్.ప్లాట్ నెం.35/ఇ/పి, పడమర: ప్లాట్ నెం.36/ఇ. **ప్లాట్ నెం.36/ఇ:** ఉత్తరం: 33'-0" వెడల్పు రోడ్, దక్షిణం: ప్లాట్ నెం.37/ఇ, తూర్పు: ప్లాట్ నెం.35/ఇ, పడమర: 33'-0" వెడల్పు రోడ్. ఎంఓడిటీడి డాక్.నెం.**15159/2023** సిఇఆర్ఎస్ఎఐ అసెట్ ఐడి నం.**200077652070** సిఇఆర్ఎస్ఎఐ సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఐడి:**400076093380**	తదుపరి వడ్డీ మరియు యాదృచ్ఛిక ఖర్చులు మరియు వ్యయాలతో **రూ.45,39,412/-** (నలభై ఐదు లక్షల ముప్పై తొమ్మిదివేల నాలుగు వందల పన్నెండు రూపాయలు మాత్రమే)

ఈ నోటీసు ప్రచురించబడిన తేదీ నుండి 60 రోజులలోపు బకాయి మొత్తాన్ని చెల్లించాలని పైన పేర్కొన్న రుణగ్రహీత(లు)మరియు/లేదా వారి హామీదారు(లు) (వర్తించేటప్పుడల్లా)లకు ఇందుమూలంగా పిలుపునివ్వడమైనది. లేని పక్షంలో ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు ముగిసిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 సెక్షన్ 13, ఉప సెక్షన్ (4) ప్రకారం తదుపరి చర్యలు తీసుకోబడునని తెలియజేయడమైనది.

తేదీ : 24-11-2025, ప్రదేశం : హైదరాబాద్ సం/-అధీకృత అధికారి, కెనరాబ్యాంక్

డిసెంబర్ 3న అగ్రిగోల్డ్ బాధితుల ఆవేదన దీక్షలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - నరసరావుపేట: సీపీఐ కార్యాలయంలో అగ్రిగోల్డ్ కంపెనీ బాధితుల ఆవేదన యాత్రను, దీక్షలను జయప్రదం చేయాలని కోరుతూ గురువారం కరపత్రాన్ని విడుదల చేశారు. పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా గత ప్రభుత్వం ఈ ప్రభుత్వానికి ఎన్నోసార్లు అర్జీలు ఇచ్చి వాళ్ల సమస్యలు పరిష్కారం రాలేదని, అగ్రిగోల్డ్ బాధితుల కస్టమర్, ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తరఫున ఎన్నో ఉద్యమాలు నిర్వహించామన్నారు. ఇందులో కొంతవరకు విజయం సాధించినప్పటికీ ఇంకా చాలా మంది బాధితులు అలానే ఉండిపోయారని వెల్లడించారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ డిసెంబర్ 3వ తేదీన తుమ్మలపల్లి కళాక్షేత్రం నుండి యాత్ర గా బయలుదేరి ధర్నా చౌక్ వద్ద దీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అని ఈ దీక్షలను జయప్రదం చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో పి పెద్దబాబు, వి హనుమంతరావు, పి గణేష్, సాయి, సిహెచ్ సత్యనారాయణ రాజు, ఉప్పలపాటి రంగయ్య, ఎస్కే చిన్న జాను, సైదా చిట్యాల, శ్రీనివాసరెడ్డి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

కొండపనేని టౌన్ షిప్ పార్క్‌ను ప్రారంభించిన మంత్రి లోకేష్

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి బైపాస్‌లోని కొండపనేని టౌన్ షిప్ వద్ద రూ.1.23 కోట్ల వ్యయంతో 0.65 ఎకరాల్లో ప్రభుత్వం నూతనంగా అభివృద్ధి చేసిన కొండపనేని టౌన్ షిప్ పార్క్‌ను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ పార్క్‌లో అత్యాధునిక సౌకర్యాలను ఏర్పాటుచేశారు. ప్లాజా, వాకింగ్ ట్రాక్, ఇంటర్నల్ పాత్ వేస్, స్టేజ్, యోగా డెక్, సీనియర్ సిటిజన్ సీటింగ్ ఏరియా, ఔట్ డోర్ జిమ్ ఏరియా, మోడ్రన్ లైటింగ్, చిల్డ్రన్ ప్లే ఏరియా, లాన్ ఏరియాలను ఏర్పాటుచేశారు. పార్క్‌లో వసతులను ఈ సందర్భంగా మంత్రి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, గుంటూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి రైతుకు గుర్తింపు కార్డు తప్పనిసరి

విశాలాంధ్ర - పెదకాకాని : పెదకాకాని గ్రామంలో గుంటూరు జిల్లా వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ నుంచి వచ్చిన ప్రాజెక్టు డైరెక్టర్ గుడిపూడి వెంకటేశ్వరరావు సచివాలయం 4లో జరిగిన సమావేశంలో మహిళా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్క మహిళా రైతు 11 అంకెల రైతు విశిష్ట కార్డును పొందవలసినదిగా తెలిపారు. ప్రతి ఒక్క పౌరుడికి ఆధార్ కార్డు ఎంత ముఖ్యమో అలానే ప్రతి ఒక్క రైతుకి ఈ 11 అంకెల గుర్తింపు కార్డు తప్పని సరిగా ఉండాలని, భవిష్యత్తులో వ్యవసాయ శాఖ తరఫున వచ్చే పథకాలు అన్ని ఈ కార్డుకి అనుసంధానం చేసే అవకాశం ఉన్నందున పాసు పుస్తకం ఉన్న ప్రతి రైతు ఈ కార్డు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవ సాయ అధికారి రమణకుమారు, పంచాయతీ సెక్రటరీ మల్లేశ్వరి, వీఆర్వో అనిల్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రముఖ కంపెనీలలో న్యూటన్స్ విద్యార్థులకు ఉద్యోగాలు

విశాలాంధ్ర - మాచర్ల : స్థానిక న్యూటన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన క్యాంపస్ సెలక్షన్లలో 157 మంది విద్యార్థులకు ఉద్యోగాలకు అవసరాలు లభించినట్లు కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ జున్నా శ్రీనివాసరెడ్డి తెలిపారు. జున్నా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ స్నైడర్ ఎలక్ట్రికల్స్, అశోక్ లైలాండ్, టాటా ఎలక్ట్రానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్తంగా కాలేజ్ క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు తెలిపారు. కాగా 76 మంది బీటెక్ ఈ.సీ.ఈ, సి.ఎస్.ఈ, డిప్లమా నుండి 61 మంది, మొత్తం 157 మంది ఎంపీ కావడం సంతోషక రమన్నారు. ఇప్పటికే తమ కళాశాల ద్వారా ఎంతోమంది విద్యార్థులు ప్రముఖ కంపెనీలో ఉద్యోగాలు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. క్రమ శిక్షణతో పాటు, క్వాలిఫైడ్ అధ్యాపకులచేత విద్యను బోధించడం ఉత్తమ కళా శాల ప్రత్యే కత అన్నారు. అనంతరం ఎంపికైన విద్యార్థులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి జగదీశ్వర్ రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

వైద్యాన్ని అందని ద్రాక్షలా మారుస్తున్నారు

నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు

విశాలాంధ్ర- పెదకూరపాడు: కేంద్ర ప్రభుత్వం ఆదేశాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం విద్య వైద్యాన్ని అందని ద్రాక్షగా తయారు చేస్తూ కార్పొరేట్ శక్తులకు దాసోహం చేస్తున్న ప్రభుత్వ విధానాన్ని సభ్య సమాజం ముక్తకంఠంతో ఖండించాలని పెదకూరపాడు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు కోరారు. గురువారం మండల కేంద్రమైన అచ్చంపేటలో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొని శ్రీనివాసరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానంలో భాగంగా పట్టణ ప్రాంతాలలో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు నివేశ స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణం కోసం నాలుగు లక్షలు ఇస్తామని చెప్పటాన్ని సీపీఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా బడుగు బలహీన వెనుకబడిన వర్గాల వారికి నివేశ స్థలాలు లేని నిరుపేదలకు కూటమి ప్రభుత్వం ప్రకటించిన విధంగా నివేశ స్థలాలు మంజూరు చేసి ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేసినటువంటి పరిస్థితులు ప్రభుత్వం గుర్తించాలని కోరారు. ఇటీవల కాలంలో వాయు గుండాల కారణంగా అతివృష్టి తో రైతులు పండించిన పంట చేతికి రాక దిగుబడి లేక తెచ్చిన అప్పులు తీర్చలేక తీవ్రమైన ఆందోళనకు గురవుతున్న రైతాంగాన్ని ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన ప్రత్యేక ప్రణాళిక రూపకల్పన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని శ్రీనివాస రావు అన్నారు, సమావేశంలో సీపీఐ అచ్చంపేట మండల కార్యదర్శి ఎస్ కే బుజ్జి మస్తాన్, సంపంగి ఏడుకొండలు, నరసింహారావు, వెంకటేశ్వరరావు, మార్టూరు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు,

పేదల సొంతింటి కల సాకారం కావాలి : కన్నా

విశాలాంధ్ర- సత్తెనపల్లి : ప్రతి ఒక్కరికి సొంతిల్లు ఉండాలనే లక్ష్యం తో కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నదని సత్తెనపల్లి శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. తన కార్యాలయంలో గురువారం 123మంది లబ్ధిదారులకు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన నూతన గృహాల నిర్మాణానికి మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014-19లో సొంతిల్లు కలలు నెరవేర్చేందుకు పట్టణాల్లో 1.5గ్రామాలలో 2సెంట్లు ఇచ్చి పేద పెన్నిధిగా చంద్రబాబు నిలిస్తే దాన్ని సెంటుకే కుదించి పేదల ద్రోహిగా జగన్ రెడ్డి నిలిచిపోయా డన్నారు. 2014-19లో టిడ్కోతో కలిపి 12 లక్షలు గృహాలను పూర్తి చేసి పేదలకు అందిస్తే జగన్ రెడ్డి మాత్రం ప్రచార ఆర్భాటం తప్పించి పేదలకు గృహాలను పూర్తి చేసి ఇచ్చింది లేదన్నారు. 2029 నాటికి ప్రతి అర్హుడికి పక్కా ఇల్లు ఇవ్వడం కూటమి ప్రభుత్వ లక్ష్యం మన్నారు. ప్రతి గ్రామంలో ఇల్లు లేని పేదలందరినీ గుర్తించి ఆన్ లైన్ లో నమోదు చేయాలని ఆదేశించారు పేదల సొంతింటి కలలు సాకారం చేయడమే లక్ష్యంగా హౌసింగ్ అధికారులు పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

హిందూ స్మశాన వాటికలను అభివృద్ధి చేయండి

- నగర కమిషనర్‌కు విన్నవించిన ఎమ్మెల్యే నసీర్

విశాలాంధ్ర - గుంటూరు కలెక్టరేట్ : హిందూ శ్మశాన వాటికల్లో అభివృద్ధి పనులు చేపట్టాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులును గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ కోరారు. గురువారం నగర కమిషనర్ ఛాంబర్‌లో ఆయనను కలిసిన ఎమ్మెల్యే గుంటూరు తూర్పు నియోజకవర్గంలో అభివృద్ధి పనులపై చర్చించారు. పాత గుంటూరు, డీసీ నగర్ ప్రాంతాల్లో హిందూ శ్మశాన వాటికల్లో సరైన సౌకర్యాలు లేక ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. శ్మశాన వాటికల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించామని వెల్లడించారు. వీటికి వెంటనే అనుమతులిచ్చి అభివృద్ధి పనులు ప్రారంభించాలని కోరారు. దీంతోపాటు బస్టాండ్ సమీపంలోని ఎన్టీఆర్ ఐలాండ్, నాజ్ సెంటర్, హిందూ కాలేజీ వద్ద ఐలాండ్‌లను సుందరీకరించాలని కోరారు. వీటి అభివృద్ధికి స్పష్టమైన ప్రణాళిక రూపొందించాలన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఇప్పటికే ప్రారంభమైన అభివృద్ధి పనుల్లో కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కనిపిస్తోందని కమిషనర్ దృష్టికి తీసుకు వచ్చారు. నిర్లక్ష్యం వహించే కాంట్రాక్టర్లకు వెంటనే నోటీసులు జారీ చేయాలని, అవసరమైతే వారిని తొలగించి కొత్త వారికి అవకాశం కల్పించాలని స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు శ్రీకారం చుట్టిందని, వీటిని అధికారులు సమన్వయంతో పూర్తి చేసేలా స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని కోరారు.

ప్రకృతి వ్యవసాయం పద్ధతులను అవలంబించాలి

మిరప పంటను పరిశీలించిన ప్రాజెక్ట్ మేనేజర్ అమల కుమారి

విశాలాంధ్ర- పెదకూరపాడు : ప్రకృతి వ్యవసాయంలో సాగవుతున్న మిరప పంటలను పల్నాడు జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్ మేనేజర్ అమలకుమారి గురువారం పరిశీలించారు. ఆమె పెదకూరపాడు లోని రైతు డి శేషారావు ప్రకృతి వ్యవసాయంలో సాగవుతున్న మిరప పంటను పరిశీలించారు. వాడుతున్న కషాయాలను అడిగి తెలుసుకున్నారు. వాటి ఖర్చుల వివరాలను అడిగారు. రసం పీల్చే పురుగుల నుంచి తట్టుకుందని ఆమె తెలిపారు. రసాయన వ్యవసాయం చేసే మిరప పంటను కూడా పరిశీలించారు. మిరప పొలాల్లో అంతర పంటలు వేసుకోవడం వల్ల అదనపు ఆదాయం పొందవచ్చని వివరించారు. మిరపకు ఆశించే నల్ల తామర బెడద తట్టుకోవచ్చున్నారు. ప్రతి ఒక్కరూ ప్రకృతి వ్యవసాయం పద్ధతులను అవలంబించాలని కోరారు. శేషారావు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల ఖర్చులు తగ్గి ఆదాయం పెరిగిందని మంచి ఆరోగ్యంగా ఉన్నామని పీఎంఎస్ చేయడం వల్ల భూమికి, మొక్కకు అధిక పోషకాలు లభించాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మధుబాబు, అమూల్య, మహబూబ్బి పాల్గొన్నారు.

బొల్లిముంత శివరామకృష్ణ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - తెనాలి : అక్షరాల ఆయు ధాలతో మాటల ఈటెలతో వ్యవస్థలోని లోపాలను చీల్చిచెండాడుతూ తప్పు చేసిన వారి భుజాలు తడుముతూ శక్తివంతమైన రచనలు చేసిన బొల్లిముంత శివరామకృష్ణ సాహితీ పరుల, ప్రజల హృద యాలలో చిరస్మరణీయులని వక్తలు నివాళులర్పించారు. తెనాలి గాంధీనగర్ ఇస్కఫ్ సమావేశ హాలులో గురువారం అభ్యు దయ కళాసమితి, ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి, ఇస్కఫ్‌ల సం యుక్త ఆధ్వర్యంలో అభ్యుదయ సినీ రచయిత శాంతి స్నేహ సంఘాల జాతీయ నాయకులు బొల్లి ముంత శివరామకృష్ణ 105వ జయంతి సభ సహ జకవి ఐనాల మల్లేశ్వరా రవు అధ్యక్షతన జరిగింది. ఐనాల మాట్లాడుతూ ప్రగతిశీల అభ్యుదయ భావ జాల వ్యాప్తి కోసం జీవితాంతం రచనలు చేసిన బొల్లిముంతనే నేటితరం సాహితీపరులు, కవులు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. నిర్మొహమాటకం ఆయన శైలిలోనే గాక వ్యక్తిత్వంలోను ప్రతిబింబి స్తుందన్నారు. తన్నీరు శివశంకర్ బొల్లిముంత జీవిత విశేషాలను వివ రించారు. సాహితీవేత్త చింపయ్య మాట్లాడుతూ శివ రామకృష్ణ యాభై సినిమాలకు పైగా రచనలు చేశా రని, మంచిరోజు లొచ్చాయి, మనుషులు మారాలి, తిరుపతమ్మ కథ, మూగకు మాటొస్తే లాంటి చిత్రాలు అన్న శత దినోత్సవాలు జరుపుకున్నాయ న్నారు. కాలం మారింది చిత్రానికి రాష్ట్ర అవార్డు, నిమజ్జనం చిత్రం రాష్ట్రపతి అవార్డు పొందాయన్నారు. వందలాది సన్మానాలు, అవార్డులు పొందారన్నారు. రచయిత లక్కరాజు లక్ష్మణబాబు మాట్లాడుతూ నిప్పుల ఉప్పెనను నిండు గుండెల్లో నిక్షిప్తం చేసుకున్న శాంతి సాగరం బొల్లి ముంత అన్నారు. చిన్నపిల్లల కథలు, రేడియో నాటకలు, నాటకాలు, నేటి భార తం నృత్యరూపకం, అందరు బ్రతకాలి నాటకం వ్రాశారని రక్త కన్నీరు నాగభూషణం వందలాది ప్రదర్శనలిచ్చారని చెప్పారు. బందరు పార్లమెంటు స్థానానికి ఆనాడు చల్లపల్లి రాజాతో పోటీ చేశారని చెప్పారు. సభ ప్రారంభంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన రాసిన పాటలను గాయకులు గానం చేశారు. సభలో యం.వి. రఘునాధరావు, విజయసారధి, బొల్లిముంత గోపీకృష్ణ, బదరీనాథ్, శ్రీరామమూర్తి, సూర్య తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు ఐడియా సేవా సంస్థలు అన్నదానం

విశాలాంధ్ర-తిరువూరు: బస్టాండ్ దగ్గర గల ఐడియా సంస్థలో 40 మంది వృద్ధులకు 40 మంది చిన్నారులకు ముంబాయి వారి ఏరీస్ అగ్రి లిమిటెడ్ కంపెనీ బ్రాంచ్ విజయవాడ వారి ఫౌండేషన్ డే సందర్భంగా గురువారం అన్నదానం చేసినారు.ఈ సందర్భంగా ఐడియా సేవా సంస్థ డైరెక్టర్ అవ్వారి శౌరి మాట్లాడుతూ ఏరీస్ అగ్రీ లిమిటెడ్ కృష్ణా జిల్లా వారికి వార్షికోత్సవ శుభాకాంక్షలు మరియు 80 మందికి అన్నదానం చేసినందుకు యాజమాన్యానికి ధన్యవాదములు తెలిపినారు. ఈ కార్యక్రమంలో బొంత యశ్వంత్,గనపశెట్టి వెంకట నాగేశ్వరరావు,ఎస్ శశిధర్,ఎం వెంకటేశ్వరరావు,ఎం గోపీచంద్,పి చైతన్య మోహన్,పి సైదులు కుమార్, ఐడియాస్ సేవా సంస్థ డైరెక్టర్ శౌరి ,కొంగల రవిబాబు, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

స్టూడెంట్ మాక్ అసెంబ్లీ విద్యార్థినికి అభినందనలు

విశాలాంధ్ర-తిరువూరు: సంవిధాన్ దివస్ రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో నవంబర్ 26వ తేదీ అమరావతి వెలగపూడి వేదికగా అసెంబ్లీ ప్రాంగణంలో నిర్వహించిన స్టూడెంట్ మాక్ అసెంబ్లీ లో తిరువూరు నియోజకవర్గ శాసనసభ్యులుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హై స్కూల్ ప్లస్ విసన్నపేట నందు పదవ తరగతి చదువుతున్న విద్యార్థి పసుపులేటి నాగ వెంకటేష్ హాజరయ్యాడు.ఈ సందర్భం గా గురువారం పాఠశాల లో జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు వెంకటేష్ ని అభినందించారు.ఈ సందర్భంగా విద్యార్థులు భయాన్ని వీడి ధైర్యంగా మాట్లాడటం పాఠశాల స్థాయి నుండి నేర్చుకోవాలని నాయకత్వ లక్షణాలను పెంపొందించు కోవాలని ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు కే రెడ్డయ్య తెలియజేశారు. అనంతరం నాగ వెంకటేష్ అసెంబ్లీ వేదిక జరిగిన అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నాడు. ఈ కార్యక్రమంలో మాక్ అసెంబ్లీ గైడ్ టీచర్ యన్.కాశి, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు జి.కాత్యాయని, బి.గోవింద్,ఉపాధ్యాయులు మోహన్ రెడ్డి, శ్రీరామ్మూర్తి, సుపర్ణ, బేబీ రాణి,రాజా రమేష్, శివలక్ష్మి, రమేష్, రవి, లజపతిరావు, తిరుపతిరావు, శ్రీనివాసరావు, కరీముల్లా, రవికుమార్, శ్రావణి, వెంకటకృష్ణ, నాగమణి,పీడీలు జీవన్ కిషోర్, శ్రీనివాస రావులు పాల్గొన్నారు.

ఐక్యూ 15 స్మార్ట్‌ఫోన్ విడుదల

విశాలాంధ్ర-విజయవాడ: అధిక పనితీరు గల స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ అయిన ఐక్యూ బుధవారం తన ప్రీమియం ఫ్లాగ్‌షిప్ స్మార్ట్‌ఫోన్ ఆఫ్ ది ఇయర్ ఐక్యూ 15ను విడుదల చేసింది. అత్యున్నత స్థాయి హార్డ్‌వేర్ సాఫ్ట్‌వేర్ సామర్థ్యాలను కలిపి, ఐక్యూ 15 అనేది తమ స్మార్ట్‌ఫోన్ నుండి ఎక్కువ ఆశించే యువ నిపుణుల కోసం నిర్మించిన మల్టీ టాస్కింగ్ పవర్‌హౌస్ ఉత్పాదకత, సామాజికీకరణ లేదా వినోదం కానుంది. భారతదేశంలో ఫ్లాగ్‌షిప్‌ల కోసం బార్‌ను పెంచుతూ, ఐక్యూ 15 పరిశ్రమలోని అత్యుత్తమ శామ్‌సంగ్ 2కే ఎం14 లీడ్ ఓఎల్ఈడీ డిస్‌ప్లేను కలిగి ఉంది. సాటిలేని వేగం, సామర్థ్యం కోసం భారతదేశపు అత్యంత వేగవంతమైన స్నాప్‌డ్రాగన్ 8 ఎలైట్ జెన్ 5 ప్రాసెసర్, ఐక్యూ యాజమాన్య సూపర్‌కంప్యూటింగ్ చిప్ క్యూ3 ద్వారా ఆధారితం. ఐక్యూ 15 ధర 12 జీబీ ం 256 జీబీ వేరియంట్‌కు రూ.72,999, 16 జీబీ ం 512 జీబీ వేరియంట్‌కు రూ.79,999. ప్రీమియం ఫ్లాగ్‌షిప్ రెండు సొగసైన రంగులు మాట్టే బ్లాక్ ఆల్ఫా ఎడిషన్, లెజెండ్ ఎడిషన్ టైమ్‌లెస్ వైట్‌లో లభిస్తాయి.

కేసరపల్లి విగ్రహ ప్రతిష్టలో యార్లగడ్డ దంపతులు

విశాలాంధ్ర-గన్నవరం : గన్నవరం మండలం కేసరపల్లి గ్రామంలోని గంగా పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో విగ్రహ పునఃప్రతిష్ట కార్యక్రమంలో ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే వెంకట్రావు దంపతులు పాల్గొన్నారు. ఆలయంలో దాసాంజనేయ స్వామి, విఘ్నేశ్వరుని విగ్రహాల పునఃప్రతిష్ట కార్యక్రమం గురువారం ఉదయం నిర్వహించారు. ఉదయం ఆలయానికి వచ్చిన వెంకట్రావు, జ్ఞానేశ్వరి దంపతులకు ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికారు. అనంతరం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న దంపతులు ఇరువురు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మూడు రోజులుగా జరుగుతున్న హోమం ముగింపు సందర్భంగా పూర్ణాహుతి సమర్పించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గ అభివృద్ధికి దైవానుగ్రహం తోడు కావాలని నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని దైవాన్ని కోరుకున్నట్లు చెప్పారు. విగ్రహ ప్రతిష్ట లో పాల్గొన్న యార్లగడ్డ దంపతులను వేద పండితులు ఆశీర్వచనాలు అందించారు. అనంతరం శివ కళ్యాణం జరిపి అన్న సమారాధన నిర్వహించారు.ఈ కార్యక్రమం

లో గన్నవరం ఏఎంసీ చైర్మన్ గూడవల్లి నరసింహారావు, టిడిపి నాయకులు జాస్తి విజయభాషణ కుమార్(బుజ్జి), ఎం వి ఎల్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు చీరల పంపిణీ

విశాలాంధ్ర విజయవాడ లబ్బీపేట : తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు, గొర్తి సత్యవతి చారిటబుల్ ట్రస్ట్ అధినేత గొర్తి శ్రీనివాస చక్రవర్తి జన్మదినం సందర్భంగా పేద మహిళలకు చీరలు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఎంపీ కార్యాలయంలో శ్రీనివాస చక్రవర్తి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ఎంపీ కేసీనేని శివనాద్ చిన్ని ముఖ్య అతిథిగా విచ్చేసి కేక్ కట్ చేసి అనంతరం శ్రీనివాస చక్రవర్తికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు పేద మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం జరిగింది. గొర్తి సత్యవతి చారిటబుల్ ట్రస్ట్ పేరుతో శ్రీనివాస చక్రవర్తి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజాభివృద్ధికి తన వంతు కృషి చేయడం అభినందనీయమని ఎంపీ కేసీనే నాని కొనియాడారు. అనంతరం సెంట్రల్ నియోజవర్గ ఎమ్మెల్యే బోండా ఉమా కార్యాలయంలో జరిగిన జన్మదిన వేడుకలు బోండా ఉమ కేక్ కట్ చేసి శ్రీనివాస చక్రవర్తికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పలువురు పేద విద్యార్థులకు 2000 రూపాయల చొప్పున ఉపకార వేతనాలు అందజేశారు. గొర్తి సత్యవతి చారిటబుల్ ట్రస్ట్ తరపున పేద విద్యార్థులు విద్యను అభ్యసించేందుకు వారిని ప్రోత్సహించేందుకు ఉపకార వేతనాలు అందజేయడం ప్రశంసనీయమని శ్రీనివాస చక్రవర్తిని కొనియాడారు...

రాష్ట్రస్థాయి డీఏ ఫుట్‌బాల్ లీగ్ పోటీలు

విశాలాంధ్ర, మైలవరం : ఆంధ్రప్రదేశ్ ఫుట్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి డి ఎ ఫుట్బాల్ లీగ్ పోటీలు ది.24.11.2025 నుండి ఎన్టీఆర్ జిల్లా మైలవరం లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కాలేజ్ క్రీడా ప్రాంగణంలో ప్రారంభించగా బుధవారం జరిగిన నాలుగు ఫుట్బాల్ మ్యాచ్ లలో గెలుపొందిన టీమ్ లు ఇలా వున్నాయి. 1.ఉదయం మొదటి మ్యాచ్ కొల్లేరు ఎఫ్ సి వర్సెస్ వంశధార ఎఫ్ సి జట్ల మధ్య జరిగినది మ్యాచ్ నందు కొల్లేరు ఎఫ్ సి 4-1 గోల్స్ ఆధిక్యంతో వంశధార ఎఫ్ సి పై గెలుపొందినది. 2.ఉదయం రెండవ మ్యాచ్ గోదావరి ఎఫ్ సి వర్సెస్ విశాఖ ఎఫ్ సి జట్ల మధ్య జరిగిన మ్యాచ్ నందు గోదావరి ఎఫ్ సి కొల్లేరు ఎఫ్ సి మధ్య మ్యాచ్ 1-1 గోల్స్ తో డ్రా గా ముగిసినది. 3.మధ్యాహ్నం మొదటి మ్యాచ్ పెన్నా ఎఫ్ సి వర్సెస్ కోరమండల్ ఎఫ్ సి మధ్య జరిగిన మ్యాచ్ నందు పెన్నా ఎఫ్ సి కోరమండల్ ఎఫ్ సి పై 3 -0 గోల్స్ ఆదిత్యముతో గెలుపొందినది. 4.మధ్యాహ్నం రెండో మ్యాచ్ తుంగభద్ర ఎఫ్ సి వర్సెస్ నల్లమల ఎఫ్ సి జట్ల మధ్య జరిగిన మ్యాచ్ నందు తుంగభద్ర ఎఫ్ సి నల్లమల ఎఫ్ సి పై 4-2 గోల్స్ ఆదిక్యముతో గెలుపొందినారు. గురువారం జరిగిన ఫుట్బాల్ మ్యాచ్ లకు పర్వతనేని సుభాష్ బాబు ' డైరెక్టర్ ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్', ములుపూరి ఉపేంద్ర 'గాడ్ ఏరియా లీడర్ ఇంటర్నేషనల్ లైన్స్ క్లబ్' జి రవీంద్ర రానా లు అతిథులుగా పాల్గొనగా, ఫుట్బాల్ మ్యాచ్ లను ఆంధ్రప్రదేశ్ ఫుట్బాల్ అసోసియేషన్ తరపున వై శేషగిరి రావు, బి చక్రవర్తి జి ఎస్ ఎస్ పవన్ కుమార్, పండరి శ్రీనివాస్ పర్యవేక్షణలో నిర్వహించారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

విశాలాంధ్ర,ఉయ్యూరు : బాల్య వివాహాలు సాంఘిక దురాచారమని, బాలికల విద్య, ఆరోగ్యం, రక్షణ, అభివద్ధికి ఆటంకాలే కాక చట్ట రీత్యా నేరమని ఉయ్యూరు రూరల్ ఎస్సై కె.సురేశ్‌బాబు అన్నారు. బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా గురువారం ఆకునూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు బాల్యవివాహాలవల్ల దుష్ఫలితాలు, చట్టరీత్యా చర్యలపై అవగాహన కల్పించారు. బాలికలు విద్యనభ్యసించి వారి ఉన్నతస్థాయికి చేరుకునేందుకు బాల్యవివాహాలు ఆటంకంగా నిలుస్తాయన్నారు. మైనర్బాలికలకు వివాహం జరపడానికి పూనుకుంటే పంచాయతీ కార్యాలయం, ప్రభుత్వ అధికారులకు సమాచారం అందించాలన్నారు. ఈసందర్భంగా బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు.

కాటూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమంలో ఎంపీడీఓ శేషగిరిరావు పాల్గొని విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, బాల్య వివాహం చేసేవారు శిక్షకు గురవుతురన్నారు. బాల్య వివాహాలు లేకుండా చేసి బాల్య వివాహిత రాష్ట్రంగా మార్చాలన్నది ప్రభుత్వ లక్ష్యమన్నారు. బాల్య వివాహాల సమాచారం ప్రభుత్వ ఉద్యోగులకు అందించాలన్నారు. ఎంఈఓ సుధారాణి, సీడీపీ సూపర్వైజర్ బేబీసరోజిని, హెచ్ఎం శ్రీధర్, ఎంపీటీసీ తో ట శ్రీలక్ష్మి తదితరులు పాల్గొని విద్యార్థులతో బాల్యవివాహ వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు.

కాలిఫోర్నియా బాదంతో రెండు సూపర్‌ఫుడ్స్

విశాలాంధ్ర- విజయవాడ (వన్‌టౌన్): శీతాకాలం ప్రారంభం అయింది. తినే ఆహారం పట్ల శ్రద్ధ చూపించటం.. శరీర పునరుజ్జీవనానికి , మొత్తం ఆరోగ్యం మెరుగుపడటానికి తోడ్పడుతుంది. సంపూర్ణ, పోషకాలు అధికంగా ఉండే పదార్థాలను తీసుకోవటం సమతుల్యత, శక్తిని పునరుద్ధరించడానికి ఒక సులభమైన మార్గం. ఈ సీజన్ దినచర్యలో సరిగ్గా సరిపోయే రెండు వంటకాలు ఆల్మండ్ అండ్ స్ప్రౌట్స్ టిక్కీచాట్, రోస్టెడ్ గోబీ అండ్ ఆల్మండ్ సూప్.. రెండూ కాలిఫోర్నియా ఆల్మండ్స్ తో శక్తివంతం అయ్యాయి. ఇది ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్‌కు ప్రసిద్ధి చెందిన సూపర్‌ఫుడ్. ఈ వంటకాలు మొక్కల ప్రోటీన్, సహజంగా లభించే ఆరోగ్యకరమైన కొవ్వుల పోషకమైన మిశ్రమాన్ని అందిస్తాయి. అయితే కాలిఫోర్నియా బాదంలో ఉండే గొప్ప ఫైబర్ కంటెంట్ ఫైబర్‌మాక్సింగ్‌కు మద్దతిస్తూ, జీర్ణక్రియకు సహాయపడుతుంది. అంతేకాకుండా, ఎక్కువ కాలం కడుపు నిండుగా ఉందనే భావన కలిగిస్తుంది.

వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో కేబీఎన్ ప్రతిభ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఈనెల 24న స్థానిక పీబి సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జరిగిన కృష్ణా యూనివర్సిటీ అంతర్ కళాశాల పురుషులు, మహిళల వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో కేబీఎన్ కళాశాల విద్యార్థులు అనేక పతాకాలు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. కృష్ణవేణి తెలియజేశారు. తమ విద్యార్థులు వి.రక్షిత గోల్డ్ మెడల్, బి. సత్య సిల్వర్ మెడల్, ఎం. నందిని బ్రాంజ్ మెడల్, వి. పావని బ్రాంజ్ మెడల్, యు. దీపక్ బ్రాంజ్ మెడల్, సిహెచ్. సిద్విన్ కుమార్ గోల్డ్ మెడల్ సాధించినట్లు చెప్పారు. త్వరలో మధ్యప్రదేశ్ లోని భోపాల్ లో జరుగబోయే దక్షిణ, పశ్చిమ భారత స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు రక్షిత ఎంపికైనట్లు చెప్పారు. విజేతలను కళాశాల సెక్రటరీ డాక్టర్ టి.శ్రీనివాసు, హిందూ హై స్కూల్స్ కమిటీ పరిపాలనాధికారి డాక్టర్ వి.నారాయణరావు, వ్యాయామ విభాగాధిపతి డి. హేమచంద్రరావును, విద్యార్థులను అభినందించి, సత్కరించారు.